Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280
# తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com సంపుటి :2 సంచిక: 83 హైదరాబాద్ 15 ఆదివారం డిసెంబర్ 2024 పేజీలు: 8

# కోర్టు ఆదేశాల మేరకు మాట్లాడలేకపోతున్నా



● కేసు విషయంలో ఎన్నో మాట్లాడాలని ఉన్నా ● థియేటర్‌లో అనుకోకుండా జరిగిన ఘటన ● ఘటనలో నా ప్రమేయం లేదు: అల్లు అర్జున్ ● త్వరలోనే బాధిత కుటుంబాన్ని కలుస్తా ● చంచల్‌గూడ జైలు నుంచి విడుదలైన అల్లు అర్జున్ ● అల్లు అర్జున్ అరెస్టును ఖండించిన సినీ ప్రముఖులు

2 లో

# గురుకుల పిల్లలను చూస్తే బాధేస్తోంది..

ఎట్లుండే తెలంగాణ ఎట్ల అయింది

ఆసుపత్రుల్లో బెడ్ల కోసం పిల్లల పోటీ



2 లో

# రేవంత్ రెడ్డికి తెలంగాణ తల్లిపై ప్రేమ లేదు

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



ఉద్యమ సమయం నుంచి ఉన్న తెలంగాణ తల్లినే ఆరాధిస్తాం

**హైదరాబాద్, డిసెంబర్ 14(తెలంగాణవీణ):** తాము ఉద్యమ సమయం నుంచి ఉన్న తెలంగాణ తల్లినే ఆరాధిస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఒక చేతిలో జొన్నకర్ర, మరో చేతిలో బతుకమ్మ ధరించిన తెలంగాణ తల్లి వైభవాన్ని చాటేలా పద్యాలు, కవితలు రచించి పుస్తకాలుగా విడుదల చేస్తామన్నారు. ఉద్యమ సమయం తెలంగాణ తల్లి విగ్రహాలను ఊరూరా ఏర్పాటు చేసుకుంటూ వెళతామన్నారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ తల్లిపై ప్రేమ లేదని, అందుకే విగ్రహం రూపాన్ని మార్చారని ఆరోపించారు. తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మ లేకుంటే తెలంగాణ సమాజంలో స్నేహశీలత, సుహృద్భావం ఎలా కనిపిస్తుందని ప్రశ్నించారు. బతుకమ్మ అగ్రవర్ణాల పండుగ అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఆమె ఖండించారు. ఈ వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని... జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# అల్లు అర్జున్‌ను కావాలనే అరెస్టు చేశారు



సినిమా ఎప్పుడూ భావోద్వేగాల యుద్ధభూమే


దేశభక్తి, ఐక్యతను సినిమా ప్రేరేపిస్తుంది

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

సీఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ కౌంటర్!

2 లో

# దేశాభివృద్ధిలో మహిళల పాత్ర ఎనలేనిది



దేశ ఐక్యతకు రాజ్యాంగమే ఆధారం

▶▶ దానిని దెబ్బతీసేందుకు విషబీజాలు

▶▶ భారత రాజ్యాంగానికి 75 ఏళ్లు పూర్తి

▶▶ ఇవి యావత్ దేశం గర్వపడే క్షణాలు

▶▶ ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

2లో

# అందరికీ న్యాయం చేసే బాధ్యత నాదే

దేశానికే ఆదర్శంగా కులగణన

● 98 శాతం కులగణన పూర్తి
● ప్రభుత్వం ఇస్తున్న గ్యారెంటీలు పేదలకే అందుతున్నాయ్
● అమ్మలా ఉండే తెలంగాణ తల్లినే తెచ్చుకున్నాం
● రైతాంగ పోరాటంలో తెగువ చూపిన దొడ్డి కొమురయ్య
● కురుమ భవన ప్రారంభ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి
● ఎస్సీ వర్గీకరణ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది
● గ్లోబల్ మాదిగ డే కార్యక్రమంలో సీఎం



2లో

# గురుకుల పిల్లలను చూస్తే బాధేస్తోంది..

**హైదరాబాద్,డిసెంబర్ 14 (తెలంగాణవీణ):**

ఎట్లుండే తెలంగాణ.. ఎట్ల అయింది.. ముఖ్యంగా గురుకుల పిల్లలను చూస్తే బాధేస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు. సంక్షేమ పాఠశాలలను సంక్షోభ పాఠశాలలుగా మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కేటీఆర్ ధ్వజమెత్తారు. సామాన్య విద్యార్థుల్లో భయాందోళనలు, తల్లిదండ్రులలో ఆవేదన రేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠాలు చెప్పే చోట పాము కాట్లతో పసిబిడ్డల ప్రాణాలు పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో విద్యార్థులు ఎవరెస్టు వంటి శిఖరాలను అధిరోహిస్తే .. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఆసుపత్రి బెడ్లను ఎక్కించారని కేటీఆర్ విమర్శించారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో గురుకుల విద్యాలయాల్లో సీట్ల కోసం పోటీ పడితే ఏడాది కాంగ్రెస్ పాలనలో ఆసుపత్రుల్లో బెడ్ల కోసం పోటీ పడుతున్నారని పేర్కొన్నారు. దొంగలు పడ్డ ఆరు నెలలకు అన్నట్టు ఇప్పుడు గురుకులాల బాటపట్టారు. గురుకులాల మొక్కుబడి సందర్శన కాదు.. ఆ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టండి. ఫొటోలకు పోజులు ఇవ్వడం కాదు.. పట్టెడు పనికొచ్చే బువ్వ పెట్టి పొట్టలు నింపండి. కెమెరాల ముందు హంగామా చేసుడు కాదు.. గురుకుల బిడ్డల గుండెచప్పుడు వినండి. మంది మార్బలంతో దండయాత్ర చేయకండి.. గురుకుల సమస్యలను తీర్చే ప్రయత్నం చేయండి అని కేటీఆర్ సూచించారు. చివరకు ఎట్లుండె తెలంగాణ.. ఎట్లాయె తెలంగాణ అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

మొదటి పేజీ తరువాయి

# కోర్టు ఆదేశాల మేరకు మాట్లాడలేకపోతున్నా

**హైదరాబాద్, డిసెంబర్ 14(తెలంగాణవీణ):**

తనపై నమోదైన కేసుకు సంబంధించి అనేక విషయాలు మాట్లాడాలని ఉన్నా, కోర్టు ఆదేశాల మేరకు మాట్లాడలేకపోతున్నట్లు అల్లు అర్జున్ స్పష్టం చేశారు. సంధ్య థియేటర్ వద్ద విషాదకర సంఘటన జరగడం పట్ల మరోసారి బాధిత కుటుంబానికి క్షమాపణలు చెప్పిన ఆయన, త్వరలోనే ఆ కుటుంబాన్ని కలుస్తానని వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి తనకు మద్దతు ఇస్తున్న వారందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇవాళ ఉదయం చంచల్‌గూడ జైలు నుంచి విడుదలైన అల్లు అర్జున్, జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. తనపై చూపించిన ప్రేమ, అభిమానానికి అభిమానులకు, దేశవ్యాప్తంగా మద్దతిచ్చిన మీడియాకు కృతజ్ఞతలు చెబుతున్నానంటూ అల్లు అర్జున్ పేర్కొన్నారు. సంధ్య థియేటర్‌లో జరిగింది అనుకోని ఘటన అని, అందులో తన ప్రమేయం లేదని స్పష్టం చేశారు. గత 20 ఏళ్లుగా సంధ్య థియేటర్‌కు వెళు_న్నానని, ఇప్పటి వరకు 30 సార్లు సంధ్య థియేటర్‌కు వెళ్లినట్లు తెలిపారు. ఇలాంటి దుర్ఘటన ఎప్పుడూ జరగలేదని అన్నారు. మరోవైపు జైలు నుంచి ఇంటికి చేరుకున్న అల్లు అర్జున్?కు ప్రముఖుల నుంచి పరామర్శలు వెల్లువెత్తుతున్నాయి. నందమూరి బాలకృష్ణ స్వయంగా అల్లు అరవింద్?కు ఫోన్ చేసి అల్లు అర్జున్?తో మాట్లాడి పరామర్శించారు. ఈ మేరకు కేసు వివరాలు అడిగి తెలుసుకున్నారు. 'పుష్ప' దర్శక నిర్మాతలతో పాటు హీరోలు విజయ్ దేవరకొండ, ఆనంద్ దేవరకొండ, రానా, నాగచైతన్య, సుధీర్ బాబు, దర్శకులు రాఘవేంద్రరావు, కొరటాల శివ, వంశి పైడిపల్లి, బి.గోపాల్?, ఆర్. నారాయణమూర్తి, నిర్మాతలు సురేశ్? బాబు, దిల్ రాజు, బీవీఎన్?ఎస్ ప్రసాద్, సంగీత దర్శకుడు తమన్ సహా పలువురు సన్నిహితులు, మాజీ మంత్రులు గంటా శ్రీనివాసరావు, అవంతి శ్రీనివాస్?లు అల్లు అర్జున్?ను కలిసి మద్దతు ప్రకటించారు. కాసేపు అల్లు అరవింద్, అల్లు అర్జున్?లతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ముఖ్యంగా చిరంజీవి సతీమణి సురేఖ అల్లుఅర్జున్ నివాసానికి చేరుకోగానే సోదరుడు అల్లు అరవింద్ దగ్గరుండి బన్నీ వద్దకు తీసుకెళ్లారు. తనను హత్తుకొని సురేఖ ఒకింత భావోద్వేగానికి గురికావడంతో అల్లు అర్జున్ కళ్లు చెమ్మగిల్లాయి. ఇలా సినీ, రాజకీయ ప్రముఖులు, సన్నిహితులతో అల్లు అర్జున్ నివాసం వద్ద సందడి నెలకొంది. మరోవైపు అభిమానులు ఎవరూ అర్జున్ నివాసానికి రాకుండా పోలీసులు మూడు వైపుల బారికెడ్లు ఏర్పాటు చేసి భారీ బందోబస్తు నిర్వహించారు. అల్లుఅర్జున్ అరెస్టుపై యావత్ చిత్ర పరిశ్రమ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. అరెస్టును ఖండిస్తూ పలువురు నటీనటులు తమ అభిప్రాయాలను, అభ్యంతరాలను సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. సినిమా వాళ్లకు సంబంధించిన ఏ విషయంలోనైనా ప్రభుత్వ అధికారులు, మీడియా చూపించే ఉత్సాహం సాధారణ పౌరులపై కూడా ఉండాలని కోరుకుంటున్నట్లు నాని తెలిపారు. మంచి సమాజంలో జీవించాలన్నారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన దురదృష్టకరమని, ఆ ఘటన నుంచి పరిశ్రమ ఎన్నో పాఠాలు నేర్చుకోవాలని సూచించారు. ఈ ఘటనలో ఒక వ్యక్తిని నిందించడం సరైనది కాదని నాని అభిప్రాయపడ్డారు. బాలీవుడ్ నటుడు వరుణ్ ధావన్ కూడా ఇదే అంశంపై ఓ సినీ వేడుకలో పరోక్ష వ్యాఖ్యలు చేశారు. భద్రతాపరమైన, ఇతర అంశాలను నటీనటులు ఒక్కరే చూసుకోలేరని, జాగ్రత్తగా ఉండాలని మాత్రమే వాళ్ల చుట్టుపక్కల వారికి సూచిస్తుంటారని వరుణ్ ధావన్ తెలిపారు. ఈ విషయంలో ఒక వ్యక్తిని మాత్రమే నిందించడం అన్యాయమన్నారు. పుష్ప-2 కథానాయిక రష్మిక కూడా బన్నీ అరెస్టుపై ఆవేదన వ్యక్తం చేసింది. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను తాను నమ్మలేకపోతున్నానని, సంధ్య థియేటర్ వద్ద దురదృష్టకరమని, ఆ ఘటన తన హృదయాన్ని కలచివేస్తుందని పేర్కొంది. అదే సమయంలో ఒకే వ్యక్తిని నిందించడం సబబు కాదని అల్లు అర్జున్‌కు రష్మిక తన మద్దతు ప్రకటించింది. థియేటర్ల వద్ద తొక్కిసలాట ఘటన బాధాకరమన్న నటుడు నితిన్ ఈ ఘటనను తప్పుపట్టడం కంటే దాన్ని నుంచి పాఠాలు నేర్చుకోవాలని సూచించారు. మరో కథానాయకుడు సందీప్ కిషన్ కూడా బన్నీ అరెస్టును తప్పుపట్టారు. ఊహించని ఘటనలో ఒకే వ్యక్తి ఎలా బాధ్యత వహించగలరని ప్రశ్నించారు. దర్శకుడు అనిల్ రావిపూడి కూడా స్పందిస్తూ సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన మెరుగైన భద్రత అవసరాలను గుర్తు చేస్తుందన్నారు. ఇలాంటి ఘటనలు పురావృతం కాకుండా చూసుకుందామని పిలుపునిచ్చిన అనిల్, బాధిత కుటుంబాన్ని ఆదుకోవడంలో అర్జున్ బాధ్యతాయుతంగా వ్యవహరించారన్నారు. అలాంటి వ్యక్తిని ఒక్కరినే బాధ్యత వహించమనడం సరైన నిర్ణయం కాదని అనిల్ అభిప్రాయపడ్డారు. మరో దర్శకుడు అజయ్ భూపతి అల్లు అర్జున్ అరెస్టును ఖండించారు. దర్శకుడు రాంగోపాల్ వర్మ అల్లు అర్జున్ అరెస్టుపై ప్రభుత్వాలకు నాలుగు ప్రశ్నలు సంధించారు. పుష్కరాలు, బ్రహ్మోత్సవాల్లాంటి ఉత్సవాల్లో తోపులాటలో భక్తులు పోతే దేవుళ్లు అరెస్టు చేస్తారా అంటూ ప్రశ్నించారు. ఎన్నిక ప్రచారాల తొక్కిసలాటలో ఎవరైనా చనిపోతే రాజకీయ నాయకులన్ని అరెస్టు చేస్తారా అని ప్రశ్నించిన వర్మ, ప్రీ రిలీజ్ ఫంక్షన్లలో ఎవరైనా పోతే హీరో హీరోయిన్లను అరెస్టు చేస్తారా అంటూ తనదైన శైలిలో ప్రశ్నల వర్షం కురిపించారు. అలాగే భద్రత ఏర్పాట్లు పోలీసులు, నిర్వహకులు తప్ప హీరోలు, ప్రజా నాయకులు ఎలా నియంత్రించగలరని ఆర్జీవీ ప్రశ్నించారు. అల్లు అర్జున్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలియగానే జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసానికి కుటుంబసభ్యులు, సన్నిహితులు తరలివచ్చారు. మెగాస్టార్ చిరంజీవి దంపతులతోపాటు మెగా బ్రదర్ నాగబాబు, రానా, దర్శకులు సుకుమార్, రాఘవేందర్‌రావు వచ్చి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. అటు చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు నిర్మాత దిల్‌రాజు వచ్చి స్టేషన్‌లో ఉన్న బన్నీని కలిసి ధైర్యం చెప్పారు. నాంపల్లి కోర్టుకు దర్శకుడు త్రివిక్రమ్, నిర్మాతలు నాగవంశీ, బన్నీ వాసు, ఎస్?కేఎన్? సహా ఆయన సన్నిహితులు హాజరై కోర్టులో జరుగుతున్న పరిణామాలను గమనించారు. ఎప్పటికప్పుడు అల్లు అర్జున్‌కు ధైర్యం చెప్పే ప్రయత్నం చేశారు. అల్లు అర్జున్ అరెస్టుపై మెగాస్టార్ చిరంజీవి, పవన్ కల్యాణ్ ఏ విధంగా స్పందిస్తారనేది సర్వత్రా

మొదటి పేజీ తరువాయి

# దేశాభివృద్ధిలో మహిళల పాత్ర ఎనలేనిది

**న్యూఢిల్లీ, డిసెంబర్ 14(తెలంగాణవీణ):**

భారత రాజ్యాంగం ఎన్నో దేశాలకు స్ఫూర్తిగా నిలిచిందని ప్రధాని మోదీ అన్నారు. ఎందరో మహానుభావులు కలిసి మన రాజ్యాంగాన్ని రచించారని చెప్పారు. రాజ్యంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా లోక్‌సభలో నిర్వహించిన ప్రత్యేక చర్చలో మోదీ మాట్లాడారు. ప్రజాస్వామ్య పండుగను ఘనంగా నిర్వహించుకుంటున్నామని, ఇవి దేశం గర్వపడే క్షణాలని అన్నారు. "దేశాభివృద్ధిలో మహిళల పాత్ర ఎనలేనిది. దేశ అధ్యక్షురాలిగా ఆదివాసీ మహిళ ఎన్నికయ్యారు. మహిళలకు అన్ని రంగాల్లోనూ గౌరవం దక్కాలి. మన రాజ్యాంగం మహిళలకు అన్ని విధాలుగా అండగా నిలిచింది. దేశం అభివృద్ధి చెందాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు. ఈ దేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చాలి. ప్రజల మధ్య ఐకమత్యం దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. భిన్నత్వంలో ఏకత్వం మనదేశ గొప్ప విధానం. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత స్వార్థపరుల వల్ల అనేక కష్టాలు పడ్డాం. బానిస మనస్తత్వంతో ఉన్నవాళ్లు దేశాభివృద్ధికి ఆటంకం కలిగించారు. దేశ ఐక్యతను దెబ్బతీసేందుకు కొందరు విషబీజాలు నాటారు" అని మోదీ అన్నారు. ఉపాధిని వెతుక్కుంటూ పేదలు పలు ప్రాంతాలకు వెళ్తారని, పేదలకు ఇబ్బంది లేకుండా 'వన్ నేషన్ - వన్ రేషన్ కార్డ్' విధానాన్ని తీసుకొచ్చామని చెప్పారు. "పేదలు ఎక్కడున్నా రేషన్ సులువుగా తీసుకోలగాలి. ఆయుష్మాన్ కార్డు ద్వారా ఉచితంగా వైద్య చికిత్స అందిస్తున్నాం. డిజిటల్ ఇండియా దిశగా దేశాన్ని ముందుకు తీసుకెళు_న్నాం. మన రాజ్యాంగం అన్ని భాషలను గౌరవించింది. రాష్ట్రాల మాతృభాషల అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టాం. మాతృభాషలో చదివిన పిల్లల్లో సమగ్ర వికాసం సాధ్యపడుతుంది" అని మోదీ అన్నారు. "మన రాజ్యాంగ ఔన్నత్యాన్ని దెబ్బతీసేందుకు, రాజ్యాంగ నిర్మాతల కృషిని మట్టిపాలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నించింది. భిన్నత్వంలో ఏకత్వ భావనను ఆ పార్టీ అర్థం చేసుకోలేదు. రాజ్యాంగ శక్తి, ప్రజల ఆశీర్వాదం మాకున్నాయి. మా పరిపాలన చూసి ప్రజలు మూడు సార్లు మాకు అధికారం ఇచ్చారు. ఎన్ని కష్టాలు వచ్చినా రాజ్యాంగ పరిరక్షణకు ప్రజలు అండగా నిలిచారు. ఈ దేశాన్ని ఒకే కుటుంబం 55 ఏళ్లపాటు పాలించింది. ఆ కుటుంబం ఈ దేశానికి అనేక విధాలుగా నష్టం కలిగించింది. 1947 నుంచి 1952 వరకు ఎన్నికైన ప్రభుత్వం మనకు లేదు. ఆ సమయంలో ఆ కుటుంబం ఈ దేశానికి చేసిన నష్టం అంతా ఇంతా కాదు. రాజ్యాంగాన్ని ఖూనీ చేసేందుకు అనేక విధాలుగా ప్రయత్నించారు. రాజ్యాంగ మార్పుపై రాష్ట్రాల సీఎంలకు నెహ్రూ లేఖలు రాశారు. ఆయన తప్పు చేస్తున్నారని అప్పటి స్పీకర్ రాజేంద్ర ప్రసాద్ చెప్పారు. ఎంతోమంది పెద్దలు సలహాలు ఇచ్చినా నెహ్రూ వినలేదు. రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేందుకు అనేకసార్లు ప్రయత్నించారు" అని మోదీ వ్యాఖ్యానించారు. "ఆనాటి కాంగ్రెస్ నేతలు రాజ్యాంగానికి 75 సార్లు సవరణలు చేశారు. ఎమర్జెన్సీ విధించి ప్రజల హక్కులు హరించారు. వేలాది మందిని జైళ్లకు తరలించారు. కోర్టుల నోరు, పత్రికల గొంతు నొక్కేశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదోన్నతిని కూడా అడ్డుకున్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అనేక కుట్రలు పన్నారు. నెహ్రూ, ఇందిర, రాజీవ్ ముగ్గురూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీశారు. కీలక నిర్ణయాలు తీసుకునేది పార్టీ అధ్యక్షురాలు అని మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ అన్నారు. ఇదే కాంగ్రెస్ పాలన తీరుకు నిదర్శనం" అని మోదీ విమర్శలు గుప్పించారు. లోక్‌సభలో రాజ్యాంగంపై రెండో రోజులుగా చర్చ జరుగుతోంది. అధికార, విపక్ష ఎంపీలు రాజ్యాంగంపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. రాజ్యాంగంపై చర్చకు ప్రధాని మోదీ సమాధానం ఇస్తున్నారు. నిన్న రాజ్‌నాథ్ సింగ్ లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చను ప్రారంభించారు. దీనిపై విపక్షాల నుంచి ప్రియాంక గాంధీ స్పందించారు. రెండో రోజు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రారంభించారు. రెండో రోజు కాంగ్రెస్ ఎంపీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ రాజ్యాంగంపై తన అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సమయంలో అదానీ, అగ్నివీర్, పార్శ్వ ప్రవేశానికి సంబంధించి మోదీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డాడు. ఈ నేపథ్యంలోనే విపక్షాల ప్రశ్నలకు సమాధానం ఇచ్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ లోక్‌సభకు వచ్చారు. ప్రధాని మోదీ లోక్‌సభకు చేరుకోగానే బీజేపీ ఎంపీలు జై శ్రీరామ్ నినాదాలు చేయడం ప్రారంభించారు. 75 ఏళ్ల రాజ్యాంగ యాత్ర గొప్ప ప్రయాణం అని ప్రధాని మోదీ అన్నారు. మన రాజ్యాంగ నిర్మాతల దీర్ఘకాలిక దృక్పథం, సహకారంతో ముందుకు సాగుతున్నాం. ఇది సంబరాలు జరుపుకోవాల్సిన క్షణం అని ప్రధాని మోదీ అన్నారు. ఈ ఉత్సవంలో పాల్గొన్న వారందరికీ ప్రధాని మోదీ అభినందనలు. లోక్‌సభలో రాజ్యాంగంపై జరిగిన చర్చకు ప్రధాని మోదీ స్పందిస్తూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు, ఆ సమయంలో భారతదేశానికి వ్యక్తీకరించిన అన్ని అవకాశాలను అధిగమిస్తూ భారత రాజ్యాంగం ఇక్కడికి తీసుకువచ్చిందని అన్నారు. ఈ గొప్ప విజయానికి రాజ్యాంగ నిర్మాతలతో పాటు దేశంలోని లక్షలాది మంది పౌరులకు గౌరవపూర్వకంగా నమస్కరిస్తున్నానన్నారు. రాజ్యాంగ నిర్మాతలు ఈ విషయంలో చాలా స్పృహతో ఉన్నారని ప్రధాని మోదీ అన్నారు. 1950 నుంచి భారతదేశంలో ప్రజాస్వామ్యం వస్తోందని నమ్మలేదు. భారతదేశ ప్రజాస్వామ్యం, భారతదేశ గణతంత్ర గతం చాలా గొప్పది. ప్రపంచానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు ప్రధాని మోదీ. అందుకే భారతదేశాన్ని నేడు ప్రజాస్వామ్య మాతగా పిలుస్తున్నారు. మనది భారీ ప్రజాస్వామ్యం మాత్రమే కాదు, ప్రజాస్వామ్యానికి తల్లి కూడా అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. మహిళా సాధికారతపై ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. రాజ్యాంగంలో మహిళా శక్తి కీలక పాత్ర పోషించిందని ప్రధాని మోదీ అన్నారు. చాలా దేశాలు మహిళలకు ఓటు హక్కును చాలా ఆలస్యంగా ఇచ్చాయని, అయితే భారతదేశంలో రాజ్యాంగం మొదటి నుండి మహిళలకు ఈ హక్కును కల్పించిందని ఆయన గుర్తు చేశారు. భారత ప్రజాస్వామ్యం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు . అందుకే భారతదేశాన్ని ప్రజాస్వామ్య మాతగా పిలుస్తారు. మనది పెద్ద ప్రజాస్వామ్యం మాత్రమే కాదు. మనం ప్రజాస్వామ్యానికి తల్లి వంటిదని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు.

మొదటి పేజీ తరువాయి

# ఎట్టిపరిస్థితుల్లో ఎస్సీ కులాలకు అన్యాయం చేయను

**హైదరాబాద్, డిసెంబర్ 14(తెలంగాణవీణ):**

కాంగ్రెస్? ప్రభుత్వం ఇస్తున్న గ్యారెంటీలు పేదలకే అందుతున్నాయని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. అమ్మలా ఉండే తెలంగాణ తల్లినే తెచ్చుకున్నామని అన్నారు.. ఆ విగ్రహం మన అమ్మకు, అక్కకు ప్రతిరూపమని పేర్కొన్నారు. దేశానికే ఆదర్శంగా కులగణన చేపడుతున్నామని వివరించారు. 98 శాతం కులగణన జరిగిందని వెల్లడించారు. హైదరాబాద్?లోని కోకాపేట్?లో కురుమ భవన ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కురుమల నిజాయితీని, గొప్పతనాన్ని ముఖ్యమంత్రి కొనియాడారు. కురుమలు అత్యంత నమ్మకస్తులని తాను ఎప్పుడూ చెబుతూ ఉంటానని, ఊళ్లో భూమి అమ్ముకోవాలంటే ముందు కురుమలకు అమ్ముకోవాలని చెబుతుంటానని తెలిపారు. పార్లమెంటులో కూడ కురుమ సోదరుల ప్రాతినిధ్యం పెంచుతామని చెప్పారు."కురుములకు భూమి అమ్మితే డబ్బు నడుముకు కట్టుకుని తెచ్చి ఇస్తారు.. వారు ఇచ్చిన డబ్బును లెక్కపెట్టుకోవాల్సిన అవసరం లేదు. దొడ్డి కొమురయ్య ఆనాడు రైతాంగ పోరాటంలో తెగువ చూపారు. దొడ్డి కొమురయ్య రైతాంగ పోరాటాన్ని ముందుండి నడిపారు. కురుమలు తెలంగాణ పునర్?నిర్మాణంలో భాగస్వాములు కావాలనేది ప్రభుత్వ కోరిక. ఈ కురుమ భవనం విద్యకు వేదిక కావాలని అన్నారు. కురుమలకు, యాదవులకు రెండేసి చొప్పున ఎంపీ సీట్లు ఇచ్చామని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి గుర్తు చేశారు. కురుమలను గెలిపించుకోవాల్సిన బాధ్యత వారిపైనే ఉందన్నారు. గెలవకపోతే టికెట్లు ఎందుకు ఇచ్చారని ప్రశ్నలు వస్తాయని చెప్పారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కురుమ వర్గానికి చెందిన వ్యక్తినేనని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎట్టిపరిస్థితుల్లో ఎస్సీ కులాలకు అన్యాయం చేయనని, రిజర్వేషన్ల విషయంలో అందరికీ న్యాయం చేసే బాధ్యత తనదేనని తెలిపారు. హైదరాబాద్ లోని హొటల్ దసపల్లాలో గ్లోబల్ మాదిగ దే %-% 2024 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తరాల నుంచి ఎస్సీ వర్గీకరణ కోసం ఓ వర్గం చేస్తున్న పోరాటానికి మద్దతుగా.. ఇటీవల సుప్రీం కోర్టు నుంచి సానుకూల తీర్పు వెలువడింది. దానిని ప్రస్తావించిన సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సుప్రీంకోర్టులోని మాదిగ ఉపకులాల రిజర్వేషన్ల కేసులో బలమైన వాదనలు వినిపించినట్లు వెల్లడించారు. ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ మాదిగ కుల ఉపకులాల రిజర్వేషన్లపై స్పష్టమైన విధానాన్ని తెలియజేసిందని తెలిపారు.ఎస్సీ వర్గీకరణ అంశంపై ఎన్నికల సమయంలోనే తమ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టమైన ప్రకటన చేశారని గుర్తు చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. మాదిగలకు సంబంధించి అనుకూల నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు దానంతట అదే రాలేదని వ్యాఖ్యానించిన సీఎం రేవంత్ రెడ్డి.. మాదిగలకు అనుకూలంగా తీర్పు రావటంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో క్రియాశీలక పాత్ర పోషించిందన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ గారి నేతృత్వంలో ప్రత్యేకంగా న్యాయవాదులను నియమించి వాదనను వినిపించినట్లు తెలియజేశారు. ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు విలువరించటంతో ఇక రాష్ట్ర ప్రభుత్వం సైతం ఆ తీర్పును తూచా తప్పకుండా అమలు చేస్తుందని శాసనసభ వేదిక ప్రకటించినట్లు సీఎం తెలిపారు. తెలంగాణ సమస్యలానే ఎస్సీ వర్గీకరణ సమస్యను జఠిలంగా మారిపోయిందన్న సీఎం రేవంత్ రెడ్డి.. ప్రజల ఆకాంక్ష మేరకు ప్రభుత్వాలు నిర్ణయం తీసుకుని అమలు చేయాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. తరాలుగా మాదికలు ఆకాంక్షిస్తున్నట్లుగా రిజర్వేషన్ల వర్గీకరణ అంశంలో న్యాయం ఉందని.. వారికి న్యాయం చేయాలని ఆలోచన తమ ప్రభుత్వానికి ఉందని తెలిపారు. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణను అమలు చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే కార్యచరణ మొదలుపెట్టిందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. న్యాయపరమైన చిక్కులు ఎదురుకాకుండా వర్గీకరణను అమలు చేసేందుకు చేపట్టాల్సిన విధివిధానాలు పై అధ్యయనం చేసేందుకు అధ్యయనం చేస్తున్నామని, అందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించినట్లు తెలియజేశారు. 60 రోజుల్లో నివేదిక ఇవ్వాలని జ్యూడిషియల్ కమిషన్ సైతం నియమించినట్లు వెల్లడించారు. మరో వారం రోజుల్లో నివేదిక వచ్చే అవకాశం ఉందని, దాని ఆధారంగానే ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం మాదిగ కులస్తులు అడగకుండానే ప్రభుత్వంలో మంచి అవకాశాలు కల్పిస్తున్నామన్న సీఎం రేవంత్ రెడ్డి.. సీఎం పేషీలో ఆ సామాజిక వర్గం వాళ్లు ఉండాలనే ఉద్దేశ్యంతోనే డాక్టర్ సంగీతను నియమించినట్లు తెలిపారు. వందల ఏళ్ల చరిత్ర ఉన్న ఉస్మానియా యూనివర్శిటీలో ఎన్నడూ లేనివిధంగా వైస్ ఛాన్స్ లర్ గా ఈ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని నియమించినట్లు తెలిపారు. %××% వీసీగా, విద్యా కమిషన్ మెంబర్ గా, ఉన్నత విద్యా శాఖలో మాదిగ సామాజిక వర్గానికి అవకాశం కల్పించామంటూ ప్రకటించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న స్కిల్ యూనివర్సిటీ బోర్డు డైరెక్టర్ గాను పగిడిపాటి దేవయ్యను నియమించామన్న రేవంత్ రెడ్డి.. తాను ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం మాదిగ సామాజిక వర్గానికి అన్యాయం జరగదని, జరగనివ్వనని తెలిపారు. ఎస్సీలకు న్యాయం చేసేందుకు అన్ని విషయాలు విధాలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అయితే ఎస్సీ వర్గీకరణ అమల్లో కొంత ఆలస్యం కావచ్చుని.. కానీ తప్పక న్యాయం జరుగుతుందని ఈ విషయంలో ఎవరికీ ఎటువంటి అనుమానాలు అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో ఎస్సీ వర్గీకరణను సమర్థవంతంగా అమలు చేసి బాధితులకు న్యాయం చేసే బాధ్యత తనదేనని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

మొదటి పేజీ తరువాయి

# అల్లు అర్జున్‌ను కావాలనే అరెస్టు చేశారు

**హైదరాబాద్, డిసెంబర్ 14(తెలంగాణవీణ):**



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మరోసారి అల్లు అర్జున్‌కు మద్దతుగా మాట్లాడారు. అదే సమయంలో సీఎం రేవంత్ రెడ్డికి కౌంటర్ ఇచ్చారు. "సినిమావాళ్లు చేసేది పక్కా బిజినెస్. హీరోలు డబ్బులు పెడుతున్నారు.. ఆ తర్వాత సంపాదించుకుంటున్నారు. వాళ్లేమైనా సరిహద్దుల్లో సైనికుల వలే యుద్ధాలు చేస్తున్నారా?" అని నిన్న ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై తాజాగా బండి సంజయ్ స్పందించారు. సినిమా ఎప్పుడూ భావోద్వేగాల యుద్ధభూమేనని అన్నారు. దేశభక్తి, ఐక్యతను సినిమా ప్రేరేపిస్తుందని తెలిపారు. దేశభక్తి కేవలం సరిహద్దుల్లోనే కాదు, ప్రజల్లో స్ఫూర్తి నింపడంలో కూడా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. అనేక సినిమా పాటలు దేశాన్ని కదిలించాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అల్లు అర్జున్‌ను కావాలనే అరెస్టు చేశారని, ఆయన విషయంలో పోలీసుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని బండి సంజయ్ చెప్పుకొచ్చారు.

# మార్చి 3నుంచే ఇంటర్ పరీక్షలు!!

## తెలంగాణలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ ఖరారు!

## పరీక్షల తేదీలపై కసరత్తు చేస్తున్న అధికారులు

## అధికారికంగా ప్రకటన వెలువడడమే తరువాయి

**హైదరాబాద్, డిసెంబర్ 14(తెలంగాణవీణ):**

ఇంటర్ పరీక్షల నిర్వహణపై తెలంగాణ ప్రభుత్వం ఫోకస్ పెట్టిందని, షెడ్యూల్ ఖరారు చేసే అంశం తుది దశలో ఉందని అధికార వర్గాలు తెలిపాయి. షెడ్యూల్ దాదాపుగా ఖరారైందని వివరించాయి. వచ్చే వారంలో అధికారికంగా షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. అనధికారిక సమాచారం ప్రకారం.. మార్చిలో పరీక్షలు నిర్వహించాలని, ఆ నెలాఖరులోగా అన్ని పరీక్షలు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.దీనికి అనుగుణంగా మార్చి 3వ తేదీ నుంచే ఇంటర్ పరీక్షలు ప్రారంభిచనున్నట్లు సమాచారం. ఇంటర్ అన్ని గ్రూపులకు చెందిన పరీక్షలు నిర్వహించేందుకు దాదాపు 15 నుంచి 20 రోజుల సమయం పడుతుంది. నెలాఖరులోగా పరీక్షలు పూర్తిచేయాలంటే మార్చి 3న పరీక్షలు ప్రారంభించాల్సి ఉంటుందని అధికారులు చెప్పారు. ఇక, ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ ఫిబ్రవరిలో పూర్తిచేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఇంటర్ పరీక్షల ఫీజు గడువు డిసెంబర్ 3 తో ముగియగా ఆలస్య రుసుముతో జనవరి 2 వరకు ఫీజు చెల్లించే అవకాశం ఇంటర్ బోర్డ్ కల్పించింది. రూ.2 వేల ఆలస్య రుసుముతో ఈ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది. తెలంగాణ వ్యాప్తంగా సుమారు 9 నుంచి 10 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరవుతారని ఇంటర్ బోర్డ్ అధికారులు తెలిపారు. దీనికి తగ్గట్లు రాష్ట్రంలో పరీక్షలకు ఏర్పాట్లు చేయనున్నట్లు వివరించారు

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# అర్జున్ అరెస్టు,జైలు,బెయిల్ సినిమా సూపర్ హిట్ ఇలాంటి న్యాయం సామాన్యులకు దక్కేనా ?

**తెలంగాణవీణ, హైదరాబాద్ :**

టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ అరెస్టు, జైలు, బెయిల్ సినిమా సూపర్ హిట్. ఈ వ్యవహారంలో పోలీసులు నడిపిన కథ, కోర్టు ఇచ్చిన క్లైమాక్స్ బంపర్ హిట్. కేవలం 12 గంటల వ్యవధిలోనే సెలెబ్రిటీ అల్లు అర్జున్ అరెస్టు కావడం, పోలీసుల విచారణ ఎదుర్కొవడం, జైలుకు వెల్లడం, బెయిల్ పై హీరోగా బయటికి రావడం అంతా పుష్ప -2 ప్రీమియర్ షో ను తలదన్నేదిగా ఉంది. హైదరాబాద్ సంధ్య థియేటర్ లో పుష్ప-2 సినిమా చూడటానికి అల్లు అర్జున్ వచ్చినప్పుడు చోటు చేసుకున్న తొక్కిసలాటలో ఒక మహిళ మృతి చెందింది. ఆమె కుమారుడు ఆసుపత్రిలో చావు బతుకుల మధ్య పోరాడుతున్నాడు. ఈ ఘటనకు సంబంధించి అల్లు అర్జున్ ను పోలీసులు అరెస్టు చేశారు. అంతకు ముందే పలువురిని పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపించారు.అయితే, అల్లు అర్జున్ అరెస్టు వ్యవహారంలో హై డ్రామా చోటు చేసుకుంది. పోలీసులు, న్యాయ వ్యవస్థలు రోజంతా పని చేశాయి.ఆగమేఘాల మీద అర్జున్ ను ఇంటికి పంపించడానికి దర్యాప్తు, న్యాయ వ్యవస్థలు ఉరుకులు పరుగులు తీశాయి. ఒక కోర్టు 14 రోజుల రిమాండ్ విధిస్తే, ఆ వెంటనే మరో కోర్టు బెయిల్ ఇచ్చేసింది. మొత్తం మీద ఆ సెలెబ్రిటీని సగౌరవంగా ఇంటికి పంపించాయి.ఈ వ్యవహారంలో మరో గమ్మత్తు చోటు చేసుకుంది. ఏ ఒక్కరి ష్యూరిటీ లేకుండానే , ఒక్క పైసా జమ చేయకుండా, కేవలం రూ. 50 వేల బాండ్ పేపర్ మాత్రమే రాసి ఇవ్వడంతోనే మధ్యాంతర బెయిల్ మంజూరైంది. ఇలాంటి వెసులుబాటు సామాన్యులకు అసాధ్యం అని న్యాయవాదులు అంటున్నారు. మొత్తానికి న్యాయస్థానాల్లో కూడా సెలెబ్రిటీలకు ఒక న్యాయం, సామాన్యులకు ఒక న్యాయం అని భావించే పరిస్థితి కనిపిస్తుంది.ఇంత వరకు ఒక సెలెబ్రిటీని అరెస్టు చేస్తారా, జైలుకు పంపుతారా, ఇదెక్కడి న్యాయం అని ప్రశ్నించే గొంతుకలు, సామాన్యుడి విషయంలో కూడా గొంతు కలిపితే బాగుండేది. దర్యాప్తు సంస్థలు, న్యాయ వ్యవస్థలు ఈ స్థాయిలో కాకున్నా... అంతో ఇంతో నిబద్ధతతో సామాన్యుల విషయంలో వ్యవహరిస్తే జైళ్లలో ఇంత మంది ఏళ్లతరబడి మగ్గి ఉండే పరిస్థితి ఉండేది కాదు. కోర్టుల్లో లక్షలాది కేసులు ఉండేది కాదు. చట్టం, ధర్మం నాలుగు పాదాలపై నడుస్తున్నాయా అన్న ప్రశ్నకు సరైన సమాధానం వచ్చుండేది.చట్టం కొందరికి చుట్టంగా మారి, అధికారం వారికి దాసోహం చేస్తున్నంత కాలం చట్టం, ధర్మం సామాన్యుడి ధరి చేరబోవనే నానుడికి అల్లు అర్జున్ అరెస్టును ఒక ఉదంతంగానే పరిగణించవలసి ఉంటుంది. సంధ్య థియేటర్ వ్యవహారంలో అరెస్టైన వారందరి విషయంలో పోలీసులు, న్యాయ వ్యవస్థలు ఇదే విధంగా వ్యవహరించక పోవడం కూడా గమనార్హం. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందనే ప్రచారంలో వాస్తవం ఈసమెత్తైన లేదన్నది ఈ సంఘటనతో తేటతెల్లమవుతోంది.బెయిలుకు అర్హత ఉండి కూడా, విడిపించే వారు లేక లక్షలాది మంది జైళ్లలోనే ఉండిపోతున్నారు. ఆ విధంగా జైళ్లలో మగ్గుతున్న వారికి ధనం, పరపతి, కులం, హెూదా, మతం, ప్రాంతం, అధికారం ఏవీ కూడా దరి చేరడం లేదు. ఇవన్నింటిలో ఏ ఒక్కటి అండగా నిలబడలేక పోతున్నాయి.అందుకే చట్టం వారికి చుట్టం కాలేక పోతుంది. దేశంలోని కోర్టులలో దాదాపు నాలుగున్నర కోట్ల కేసులు పెండింగ్ లో ఉన్నాయి. ఈ కేసుల్లో ఏ ఒక్క వ్యవస్థ కూడా వేగంగా నిర్ధిష్టంగా తమ ధర్మాన్ని నిర్వర్తించలేక పోతున్నాయి.సామాన్యుడు కావడం, పరపతి లేక పోవడం, అండ%-%దండ ఆమడ దూరంలో కూడా కనిపించక పోవడంతో లక్షలాది మంది జైళ్లలో మగ్గుతున్నారు.అల్లు అర్జున్ అరెస్టు వ్యవహారంలో పోలీసులు, న్యాయ వ్యవస్థ ఎంత వేగంగా పని చేసిందో దేశ ప్రజలంతా చూశారు.ఉదయం పదున్నరకు ప్రారంభమైన ఈ హై డ్రామా రాత్రి 12 గంటలకే ముగియడం సామాన్యులకు ఒకింత ఆశ్చరం అనిపించవచ్చు కాని, కథ నడిపిన వారికి అదేమంత ఆశ్చర్యం అనిపించక పోవచ్చు. గంటల వ్యవధిలోనే పోలీసు విచారణను ఎదుర్కొని జైలును చూసి, బెయిలును ముద్దాడటం పుష్ప -2 హీరోకే సాధ్యమైంది. అల్లు అర్జున్ నిజంగానే అదృష్ట వంతుడు. ఆయన ఒక సెలెబ్రిటీ కావడం వల్లనే అన్ని వ్యవస్థలు కాలుకు బలపం కట్టుకొని పరుగులు తీశాయి. సామాన్యుడి విషయంలో కూడా పాలన, న్యాయ వ్యవస్థలు ఇంత కాకున్న ఇంతలో కొంతైన వేగంగా పని చేస్తే జైళ్లు కిక్కిరిసి ఉండేవికావు. న్యాయ స్థానాల్లో లక్షల సంఖ్యలో కేసులు పెండింగ్ లో ఉండేవే కావు. సామాన్యుడికి ఒక న్యాయం, సంపన్నుడికి ఒక న్యాయం అన్నట్లుగా అల్లు అర్జున్ అరెస్టు, విడుదల అంశం తెరమీదికి వచ్చింది.న్యాయ వ్యవస్థలు, పాలకులు, కార్యనిర్వాహకులు సామాన్యుల పట్ల నిబంధతతలో వ్యవహరించడం ద్వారానే కోర్టులలో కేసుల సంఖ్య తగ్గుతుంది. జైళ్లలో మగ్గుతున్న వారు జన జీవన స్రవంతిలో కలిసిపోయే అవకాశం ఉంటుంది. లేని పక్షంలో న్యాయం, ధర్మం సామాన్యుడికి ఆమడ దూరం అనే అపఖ్యాతి కొనసాగతం తథ్యం.



# స్వదేశీ వస్తువుల సమాహారమే ' మూలం సంత'

**తెలంగాణవీణ/తార్నాక:**

గ్రామభారతీ, సిఎస్ఆర్ మెమోరియల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం తార్నాకలోని మర్రి కృష్ణా హాల్లో నిర్వహించిన 6వ మూలం సంతకు విశేష స్పందన లభించింది. ఈ సంతలో ప్రకృతి, పాడి, కుల వృత్తులు, చేతి వృత్తులు, ఖాదీ చేనేత వస్త్రాలు, మట్టిపాత్రలు, గో ఆధారిత ఉత్పత్తులు, చిరుధాన్యాలు, పంచగవ్య, ఆయుర్వేద మూలికలు తదితర వస్తువులతో కూడిన దాదాపు 75 స్టాల్సు ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో తార్నాక పరిసర ప్రాంతాల ప్రజలు ఈ మూలం సంతను సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ స్వదేశీ వస్తువుల సమాహారం ఈ మూలం సంత అన్నారు. ఆహారం, ఆరోగ్యం, పర్యావరణం, సంస్కారం అనే ఈ ప్రధాన లక్ష్యాలతో ఈ మూలం సంతను గత కొన్ని మాసాల నుంచి ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. దవా చాయ్ ఈ సంతలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కొత్తపల్లి కృష్ణారెడ్డి, సూర్యకళ, మల్లేషం, మౌళి, లింగం గౌడ్, కరుణాకర్ తదితరులున్నారు. సౌపర్ణిక హెల్త్ అండ్ ఫుడ్ ప్రోడక్ట్ తార్నాక వారు ఏర్పాటు చేసిన

దయాబెటిక్ ఫ్రెండ్లీ ఆహారాలకు ఆదరణ..కొర్రలు, ఊదలు, సామలు, అరికెలు, ఆండ్రు కొర్రలు, రాగులు వంటి మిల్లెట్లతో తయారు చేసిన ఇడ్లీ, దోశ రవ్వ, మిల్లెట్. తాటి బెల్లంతో తయారు చేసిన ఆహార పదార్థాలు దయాబెటిక్ ఫ్రెండ్లీ ఆహారపదార్థాలు అని నిర్వాహకులు కల్యాణి తెలిపారు. మన పూర్వీకులు ఈలాంటి ఆహారం తీసుకోవడం ద్వారా ఎంతో ఆరోగ్యంగా ఉన్నారని పేర్కొన్నారు. అందుకే బ్యాక్ టూ రూట్స్ అనే లక్ష్యంతో ఈ మూలం సంత ఏర్పాటు చేస్తుందన్నారు. మిల్లెట్ ఆహారంగా తీసుకోవడం. ద్వారా గ్లైసమిక్ ఇండెక్స్ కంట్రోల్లో ఉంటుందన్నారు. వీటికి ప్రస్తుతం ప్రజల నుంచి ఎంతో ఆదరణ లభిస్తుందన్నారు. ఈ మూలం సంతలో మిల్లెట్తో తయారు చేసిన లడ్డులు, మురుకులు, చక్రాలు, చిక్కీలు వంటి ఇన్స్టంట్ ఆహారాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి.



# చట్టానికీ ఎవరు అతీతులు కాదు

## టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

**తెలంగాణా వీణా హైదరాబాద్**

చట్టానికి ఎవరు అతీతులు కారని టిపిసిసి అధ్య క్షులు మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేసారు.గాంధీ భవన్ లో ఆయన శనివారం మీడియా తో మాట్లాడారు.తొక్కిసలాటలో సామాన్యురాలు ప్రాణాలు కోల్పోయిందని,ఆమె కొడుకు చావు బతుకుల్లో కొట్టుమిట్టాడుతున్నారని మహేష్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.చట్టం ముందు అందరూ సమానమేనని,చట్టానికి ఎవరు అతీతులు కాదన్నారు.అల్లు అర్జున్ మామ మా పార్టీకి చెందిన నాయకుడేనని,సీఎం రేవంత్ కి అల్లు అర్జున్ కుటుంబంతో బంధుత్వం ఉంద నీ ఆయన గుర్తు చేశారు.తెలుగు చిత్ర సీమకి కాంగ్రెస్ పార్టీకి విడదీయరాని బంధ ముందన్నారు.ఫిల్మ్ స్టూడియోలు కట్టుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం భూములు ఇచ్చి వెసులుబాటు కల్పిం చడం వల్లే చిత్ర సీమ మద్రాస్ నుంచి హైదరాబాద్ కి వచ్చింద నీ తెలిపారు.చరిత్ర తెలుస్కొని బీజేపీ నేతలు మాట్లాడాలని మహేష్ హితవు పలికారు.బిఆర్ఎస్ నేతలు రౌండ్ టేబుల్ సమావేశం ఎందుకు పెడుతున్నారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసింద న్నారు.పదేళ్లలో కేసిఆర్, కవిత, హరీష్, కేటీఆర్ కు తెలంగాణ విగ్రహం మీద ధ్యాస ఎందుకు లేదన్నారు.ఈ కార్ రేసింగ్ స్కాం లో నిధుల గోల్ మాల్ జరిగినట్లు అధికారులు గుర్తించారని,రేసింగ్ స్కాం లో కేటీఆర్ అక్రమాలకు పాల్పడినట్లు తేలితే చట్ట ప్రకారం చర్యలుంటాయని స్పష్టం చేసారు.

G9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిర్భ్య తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL

# ప్రభుత్వ గురుకుల విద్యార్థులకు పౌష్టికాహారం అందజేయడమే లక్ష్యం

## - ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్

**తెలంగాణవీణ, కాప్రా:**

తెలంగాణ రాష్ట్రంలోని గురుకుల పాఠశాల విద్యార్థులకు మెరుగైన పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, హౌసింగ్ డిపార్ట్మెంట్ ప్రభుత్వ కార్యదర్శి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కమిషనర్ అండ్ ఐ జి డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ పేర్కొన్నారు. శనివారం కుషాయిగూడ పద్మావతి కాలనీలోని కుత్బుల్లాపూర్ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన నూతన కామన్ డైట్ కార్యక్రమాన్ని ఆయనప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ మాట్లాడుతూ... గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో పాటు ఆరోగ్యంగా ఉండేలా పౌష్టికాహారాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. గుడ్లు మాంసా హారం, ఇతర పౌష్టికాహారాలను గతంలో కంటే అదనంగా ఇస్తున్నామన్నారు. పౌష్టికాహారంతో పాటు విద్యార్థులకు కావలసిన నిత్యవసర వస్తువులను ప్రభు త్వము భారీగా పెంచిందని తెలిపారు. ప్రస్తుతం పౌష్టికాహారం పై నలబై శాతం పెంచగా కాస్మెటిక్స్ పై 200 పై శాతం పెంచారని తెలిపారు. గురుకుల పాఠశాల విద్యార్థులకు కావలసిన అవసరాలను గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కామన్ డైట్ పెంపు నిర్ణయాన్ని తీసుకున్నారన్నారు. గురుకుల పాఠశాలలో ఉన్న మెరుగైన సౌకర్యాలను, విద్యా ప్రమాణాలను విద్యార్థులు అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అలాగే విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఉపాధ్యాయులు బాటలు వేయాలని సూచించారు. తాను కూడా గురుకుల పాఠశాలలో చదివి ఉన్నత స్థాయికి చేరుకున్న విషయాన్ని విద్యార్థులకు తెలిపారు. కుషాయిగూడ లో ఉన్న మైనార్టీ గురుకుల పాఠశాల భవనము అత్యాధునిక సదుపాయాలతో అద్భుతంగా ఉందన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ రెసిడెన్షియల్ స్కూళ్లకు ధీటుగా ప్రశాంతమైన వాతావరణంలో గురుకుల పాఠశాల ఉందన్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా రిజిస్ట్రార్ అశోక్ కుమార్ మాట్లాడుతూ కుషాయిగూడ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో ఏలాంటి సదుపాయాలు కావాలన్నా తాను స్వచ్ఛందంగా అందజేస్తానన్నారు. గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మానవతా విలువలు పెంపొందుతాయని, తద్వారా సమాజ శ్రేయస్సులో వారి పాత్ర ఎంతో ఉంటుందన్నారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్య ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ గురుకుల పాఠశాలలోని ఉపాధ్యాయుల హాజరు పట్టిక, తరగతి గదులు, ల్యాబ్, వంటశాల, మరుగుదొడ్లు, హాస్టల్ గదులను పరిశీలించి, విద్యార్థులకు అందజేస్తున్న విద్యా బోధన, క్రీడలు, తదితర అంశాలపై ప్రధానోపాధ్యాయులు సునీత రాణినీ అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి గోపాలరావు, స్థానికులు మోహన్ రావు, కాప్రా సబ్ రిజిస్ట్రార్ వనజ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# కక్షిదారులకు రాజీమార్గమే రాజమార్గం...

## జాతీయ లోక్ అదాలత్ లో పలు కేసుల పరిష్కారం...

**తెలంగాణవీణ, కాప్రా**

జాతీయ లోక్ అదాలత్ కుషాయిగూడలోని జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు శనివారం మేడ్చల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ జాతీయ లోక్ అదాలత్లో ఎగ్జిక్యూటివ్ చైర్మన్, కమ్యూనిటీ సెంటర్స్ , మధ్యవర్తిత్వం గురించి ప్రసంగించారు. చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి వి. బాల భాస్కర్ రావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గురించి ప్రసంగించారు. జాతీయ లోక్ అదాలత్లో రాజీ చేసుకోదగిన క్రిమినల్ కేసులు, మోటార్ ప్రమాద కేసులు, గృహ హింస కేసులు, చెక్ బౌన్స్ కేసులు బ్యాంకు, ప్రో లిటిగేషన్ కేసులు పరిష్కరించబడ్డాయి. జిల్లా వ్యాప్తంగా 24 బెంచుల్లోని 456 సివిల్ కేసులు , 159476 అన్ని రకాల క్రిమినల్ కేసులు పరిష్కరించబడ్డాయి. 381 ప్రీ లిటిగేషన్ కేసులు (బ్యాంకు, బి.ఎస్. ఎన్. ఎల్.) కేసులు పరిష్కరించబడ్డాయి. జాతీయ లోక్ అదాలత్లో, రూ. 13.1 కోట్ల పరిహారం చెల్లించబడినట్లు తెలిపారు. కార్యక్రమంలో జాతీయ లోక్ అదాలత్ , మెంబెర్ సెక్రటరీ పంచాక్షరి, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఆర్. రఘునాథ్ రెడ్డి , అదనపు జిల్లా న్యాయమూర్తి విక్రమ్ , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి డి. కిరణ్ కుమార్, పలువురు న్యాయమూర్తులు, కుషాయిగూడ డీసీపీ, వెంకటరమణ, ఏసిపి మహేష్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు, న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది, బ్యాంకు, బి.ఎస్.ఎన్.ఎల్. సిబ్బంది పాల్గొన్నారు.



# దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,

**తెలంగాణవీణ, కాప్రా :**

మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరనగర్ షిరిడీ సాయిబాబా దేవాలయం లో షిరిడీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిధిగ అజరైనారు, ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాలతో సన్మానించారు. ఉదయం కాగడ హారతి నిర్వహించి అనంతరం శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి ప్రత్యేక అభిషేకం, ధుని పూజ మరియు గురు చరిత్ర పారాయణం చేశారు. ఈ సందర్భంగా సంస్థాన్ ట్రస్ట్ వారు దాదాపుగా 2000 మందికి పైగా భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. సాయంకాలం స్వామీ వారి సేవా పల్లకీ ఉంటుందనిఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమం లో సంస్థాన్ ఛైర్మన్ మాజీ ఎం ల్ ఎ బండారి రాజిరెడ్డి,స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి,సంస్థాన్ అధ్యక్షులు కె.నాదం చారి, సెక్రటరీ పివిజీ రాజారావు, బేతి పాండు, కోశాధికారి పి.వీరభద్రరావు, టి.సత్యనారాయణ మొదలగు ప్రముఖులు పాల్గొన్నారు.



# రేబర్తి గ్రామకార్యదర్శికి అభినందనల వెల్లువ...

**తెలంగాణవీణ, రేబర్తి**

సిద్ధిపేట జిల్లా రేబర్తి గ్రామపంచాయతీ కార్యదర్శి జదవ్ మాధవ్ ఉత్తమ గ్రామ కార్యదర్శిగా అవార్డు వచ్చిన సందర్భంగా శనివారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బచ్చల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యదర్శిని ఘనంగా సన్మానించారు. జిల్లా నాయకులు సుదర్శన్ రెడ్డి , మాజీ సర్పంచ్ బొమ్మగోని శివయ్య గౌడ్, మాజీ ఎంపీపీ అధికార ప్రతినిధి మఠం భద్రయ్య, మాజీ వార్డ్ మెంబర్లు కూకట్ల ఆంజనేయులు, ఇక్కిరెడ్డి రజిత తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు గంధం మల్లారెడ్డి , పాకాల ప్రవీణ్, ఎర్రబచ్చుల బిక్షపతి, పుల్లూరు రాజు , ఈరి రాజు , కరెడ్ల రఘునందన్ రెడ్డి , ఈరి నరేష్, ఒగ్గు రవి, శివరాత్రి రాజు, లింగంపల్లి సుమన్ , అందే జాంబి, తాళ్లపల్లి వీరేందర్, అందే రాజు గార్లు ఘనంగా సన్మానించారు.




# ఇలాంటి ఘటనలు జరిగితే మీరు ఊరుకుంటారా రాహుల్‌జీ...?

## రాహుల్ గాంధీని నిలదీసిన కేటీఆర్

**హైదరాబాద్,డిసెంబర్ 14 (తెలంగాణవీణ):**

కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ సర్కార్ చేపట్టిన కూల్చివేతలపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని కేటీఆర్ ప్రశ్నించారు. ఇలాంటి ఘటనలు మీ కుటుంబంలో జరిగితే, అంగీకరించగలరా..? రాహుల్ గాంధీ జీ అని కేటీఆర్ అడిగారు. పట్టింపు, మానవత్వం లేని ప్రభుత్వాలే ఇలాంటి చర్యలకు పాల్పడుతాయి. తెలంగాణలో ఇంట్లో ఇద్దరు మహిళలు ఉండగానే.. బుల్డోజర్లతో ఆ ఇండ్లను కూలగొట్టారు. మరి వారి భౌతిక భద్రతకు ఎవరూ బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. పేదలకు ప్రేమ పంచుతాం అనడం అంటే ఇదేనేమో అని కేటీఆర్ విమర్శించారు.



# విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలి...

## జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు





**తెలంగాణవీణ, మేడ్చల్ జిల్లా ప్రతినిధి**

విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన పౌష్టికాహారాన్ని అందించడమే కాకుండా తల్లిదండ్రులకు సొసైటీలపై నమ్మకాన్ని మరింత పెంపొందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రు అన్నారు. శనివారం ఘట్కేసర్ మండలంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఫైన్ ఆర్ట్స్ స్కూల్ లో ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలు పెంచిన సందర్భంగా రెసిడెన్షియల్ స్కూల్లో నిర్వహించిన సంబరాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ గౌతమ్ పొట్రు హాజరయ్యా. విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ తో గౌరవ వందనం చేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం మాట్లాడుతూ... ప్రభుత్వంపై నమ్మకంతో తమ పిల్లలను దశాబ్దాలుగా ఇక్కడ ఉంచి వారికి విద్య భద్రత కల్పిస్తారని భావించే తల్లిదండ్రులు ఇప్పటినుండి హైజిన్ పౌష్టికాహారం యూనిఫామ్ షూస్ సాక్సులు కాస్మెటిక్ చార్జీలు కూడా అందించడం జరుగుతుందని తల్లిదండ్రులు గ్రహించాలన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి దశాబ్దాలుగా మారకుండా ఉన్న మెస్ చార్జీలను 40 శాతానికి పెంచడంతోపాటు విద్యార్థులకు మెనూ చాట్ లో నిర్ణయించిన ప్రకారం పౌష్టికాహారాన్ని మాత్రమే అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఫ్యాకల్టీకి సూచించారు. నాణ్యత ప్రమాణాలతో కూడిన పౌష్టికాహారాన్ని అందించేందుకు వంట వారికి ప్రత్యేక శిక్షణను ఇప్పించడంతోపాటు హైజీన్ నిర్వహణ ఎలా చేయాలో నేర్పించడంతో పాటు ఆహారం రుచికరంగా ఎలా వండాలో కూడా నేర్పిస్తారని కలెక్టర్ అన్నారు. అంతే కాకుండా ఇక్కడ చేరే విద్యార్థులకు మంచి చదువు భద్రతతో పాటు పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించి వారి ఆరోగ్యం పట్ల కూడా బాధ్యత వహిస్తారని తల్లిదండ్రులు గ్రహించేలా ఫ్యాకల్టీ శ్రద్ధ వహించాలన్నారు. ఇప్పటివరకు మీ పిల్లలు ఇక్కడ ఏం తింటున్నారో మీకు తెలుసు దానికంటే గొప్పగా అద్భుతంగా కొత్త మెనూలను ప్రారంభిస్తున్నామని, ఆ మెనూల ప్రకారం తూచా తప్పకుండా పాటిస్తామని స్పష్టం చేశారు. అంతేకాకుండా పెరిగిన కాస్మోటిక్ చార్జీలను విద్యార్థులకు అందజేస్తామని ఫ్యాకల్టీ వారు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా కొత్తగా ఏర్పాటు చేసిన మెనూ తో ప్రత్యేక లంచ్ పిల్లలతో పాటు వారి తల్లి దండ్రులకు కూడా అందించ బడుతుం దన్నారు. రాష్ట్రస్థాయిలో అన్ని వసతి గృహాలలో ఒకే రకమైన పౌష్టికాహారాన్ని అందించేందుకు అన్ని వసతి గృహాలలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది అన్నారు. ముందుగా వసతి గృహం లోనే తరగతి గదులను, వంటశాలను, స్టోర్ రూమ్ను పరిశీలించి సంబంధిత వివరాలను స్కూల్ ప్రిన్సిపల్ను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. ఆ తర్వాత ఆటపాటలతో విద్యార్థులు అందరిని అలరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ అధికారి వినోద్ కుమార్, ఘట్కేసర్ తహసిల్దార్, స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పాలనలోనే దేశం అన్ని రంగాల్లో అభివృది

## - మున్సిపల్ ఛైర్మన్ చంద్రారెడ్డి

## నాగారం ఛైర్మన్ సమక్షంలో బీజేపీ లో చేరిన పంగ బాబు రావు

**తెలంగాణవీణ, కీసర :**



దేశప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, నాగారం మున్సిపల్ పరిధిలో చైర్మన్ చంద్రా రెడ్డి చేసిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై పలువురు శనివారం ఛైర్మన్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగాచైర్మన్ చంద్ర రెడ్డి మాట్లాడుతూ బీజేపీ పాలన దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తోందన్నారు. పేదలు, బలహీన వర్గాలు, ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తూ బీజేపీ పనిచేస్తోందన్నారు. చంద్రా రెడ్డి సమక్షంలో పంగ బాబురావు బిజేపిలో చేరిక...నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రా రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనుల ఫలితంగా ఆకర్షితులైన 18వ వార్డు ఎస్సీ బస్తికి చెందిన పంగ బాబురావు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా పంగ బాబురావు మాట్లాడుతూ దేశ అభివృద్ధి కోసం బీజేపీతో కలిసి పని చేయడం గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి శ్యాంసుందర్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి రామక్కపేట రవీందర్ రెడ్డి, మామిడి జంగారెడ్డి, నక్క కిషోర్ గౌడ్, మెరుగు శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వరరావు, వల్లాల శ్రీనివాస్, టి. మాధవరావు, శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు..

# ఉత్సాహంగా వెటరన్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్




**తెలంగాణవీణ/తార్నాక:**

తార్నాక డివిజన్ లాలాపేటలోని ప్రొ జయశంకర్ ఇండోర్ స్టేడియంలోశనివారం డాక్టర్ టి. కృష్ణ మెమోరియల్ 2వ తెలంగాణ స్టేట్ వెటరన్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ఉత్సాహంగా జరిగింది. ఇంటలీజెన్స్ విభాగం డీఎస్పీ ఏ. శ్రీనివాస్ ముఖ్యాతిధిగా పాల్గొని వెటరన్ టోర్నమెంట్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జీహెచ్ఎంసీ సౌజన్యంతో దాదాపు 120 మంది వెటరన్ మెంబర్స్ తో టేబుల్ టెన్నిస్ క్రీడా పోటీలు ప్రతి ఏటా విజయవంతంగా కొనసాగుతున్నాయన్నారు. ఈ క్రీడలతో ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కల్గుతుందన్నారు. నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. 59 నుంచి 70 ఏళ్ల వారు దాదాపు 80 మంది వెటరన్ క్రీడాకారులు ఈ టోర్నమెంట్లో పాల్గొని సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో ఆడుతూ క్రీడా స్ఫూర్తిని చాటారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెటరన్ ఎ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సెక్రటరీ విఠల్, ప్రసిడెంట్ దయాకర్, నవీనకుమార్,సురేష్కుమార్ తదితరులున్నారు. 59 ప్లస్ మెన్స్ సింగిల్ విభాగంలో శశికుమార్, వెంకటరత్నం, 64 ప్లస్ విభాగంలో తాహెర్, రామారావు, 69 ప్లస్ విభాగంలో డా. రంగారావు, ఎస్. రమేష్, 74,79 ప్లస్ విభాగంలో శ్రీనివాస్, జగన్నాధ్. 59 డబుల్స్ మెన్లో రామారావు, తాహెర్, సురేష్, దేవేంద్రనాథ్ తదితరులు విజేతలుగా నిలిచారు.

తెలంగాణ వీణ
నిజం నిర్భయంగా...
జనరల్
NEWS
15 ఆదివారం డిసెంబర్ 2024

# వక్తృత్వ పోటీల్లో డిడి కాలని నారాయణ పాఠశాల విద్యార్థుల ఘన విజయం









**తెలంగాణవీణ, హైదరాబాద్...**

మాస్టర్ ఒరేటర్ కాంటెస్ట్ (వక్తృత్వ ) పోటీల కార్యక్రమం. నారాయణగూడ జోన్ పరిధిలో చాలా విజయవంతంగా జరిగింది. డిడి కాలని పాఠశాలలోని విద్యార్థులు పాల్గొని వారి ప్రతిభను చాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా.కిరణ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ , మోటివేషనల్ స్పీకర్, కోర్ అకాడమీ డైరెక్టర్, జిఎం గోపార్ రెడ్డి, ఏజీఎం బాల పరమేశ్వర రావు పాల్గొని విద్యార్థులు వారి యొక్క ప్రతిభను వెలికి తీయడం కోసం భాషాభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందన్నారు.భవిష్యత్ లో వారు ఎలాంటి ఇంటర్వ్యూలలో పాల్గొన్న కూడా వారి యొక్క భాషానైపుణ్యం వారికి ఎంతో ఉపయోగపడుతుందనివారి మాటలలో తెలియజేశారు. డిడి. కాలని నారాయణ విద్యార్థులు అధికంగా మొదటి స్థానంలో విజేతలుగా నిలవడం ఎంతో గర్వించబడిన విషయం అని వారి మాటులలో తెలియజేరు. ఈ కార్యక్రమానికి సాఫ్ట్ స్కిల్స్ తెలంగాణ హెడ్ వేద, సాఫ్ట్ వేర్ టి ఎల్ షఫి, ఆర్.ఎస్.టి యోగేంద్ర, సాఫ్ట్ వేర్ బృందం పాల్గొన్నారు. ఇంకా పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ సవిత , హైస్కూల్ ఆర్ అండ్ డి మనోహార్ రెడ్డి ,హెడ్ మహేశ్వరి, హైస్కూల్ కో ఆర్డినేటర్ ఆజాద్, ఈ చాంప్స్ కో-ఆర్డినేటర్ లక్ష్మీభవాని, ఈ- కిడ్స్ కో- ఆర్డినేటర్ మార్ జహాన్, ఏవో మల్లికార్జున్ రెడ్డి, ఏడి (ప్రసన్న) వి పి శ్రీలేఖ, ఉపాధ్యయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఐసీయూలో ఎల్‌కే అద్వానీ

**న్యూఢిల్లీ, డిసెంబర్ 14 (తెలంగాణవీణ):**

బీజేపీ అగ్రనేత, మాజీ ఉప ప్రధాని లాల్ కృష్ణ అద్వానీ ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. శుక్రవారం రాత్రి అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు ఆయన్ని ఢిల్లీలోని ఇంద్రప్రస్థ అపోలో ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఆయనకు ఐసీయూలో చికిత్స అందిస్తున్నట్లు అపోలో ఆసుపత్రి వైద్యులు తెలిపారు. డాక్టర్ వినిత్ సూరి సంరక్షణలో ఆయనకు చికిత్స చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం అద్వానీ ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం అద్వానీ వయసు 97 ఏళ్లు. ఆయన గత కొంతకాలంగా వయో సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో ఈ ఏడాది జూన్, జులై, ఆగస్టు నెలల్లో పలుమార్లు అస్వస్థతతో ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. తొలుత జూన్ 26న అద్వానీ అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించారు. రెండు రోజుల చికిత్స అనంతరం ఆయన డిశ్చార్జ్ అయ్యారు. జులై 3న మరోసారి ఆయన అనారోగ్యం బారిన పడ్డారు. రాత్రి 9 గంటల ప్రాంతంలో కుటుంబ సభ్యులు ఆయన్ని ఎయిమ్స్‌కి తరలించారు. చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయ్యారు. ఆ తర్వాత ఆగస్టు 6వ తేదీన మరోసారి ఆసుపత్రిలో చేరి చికిత్స అనంతరం ఇంటికి చేరారు. ఇప్పుడు మరోసారి అస్వస్థతకు గురయ్యారు.

# మైనార్టీల పట్ల ఎటువంటి వివక్ష లేదు

## వారి అభివృద్ధికి అన్ని రకాల చర్యలు

## : కేంద్రమంత్రి కిరణ్‌రిజిజు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 14 (తెలంగాణవీణ):**

మైనార్టీల పట్ల ఎటువంటి వివక్ష ప్రదర్శించడం లేదని, వారి అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. లోక్‌సభలో రాజ్యాంగంపై జరుగుతున్న చర్చలో మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించడం జరిగిందన్నారు. ఫ్రాన్స్, స్పెయిన్, ఇండోనేషియా లాంటి దేశాల్లో ఉన్న ముస్లింలతో పోలిస్తే, భారత్‌లో ముస్లింలు బెటర్‌గా ఉన్నట్లు చెప్పారు. అందుకే పొరుగు దేశాల్లో ఉంటున్న ముస్లింలు కూడా ఆశ్రయం కోరుతున్నారని కేంద్ర మంత్రి తెలిపారు. ఇతర దేశాల్లో మైనార్టీలకు కల్పిస్తున్న ఓటింగ్ హక్కుల గురించి కూడా మంత్రి రిజిజు తెలిపారు. దేశం గురించి మాట్లాడే సమయంలో జాగ్రత్తగా ఉండాలని, ఎందుకంటే ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారత ఇమేజ్‌పై ప్రభావం పడే అవకాశాలు ఉన్నట్లు పేర్కొన్నారు. తమ హక్కులను కాపాడుకునేందుకు మైనార్టీలకు న్యాయరక్షణ కల్పిస్తోందని మంత్రి రిజిజు తెలిపారు. ప్రజాస్వామ్య రంగంలో భారత్‌తో ఏ దేశాన్ని కూడా పోల్చలేమన్నారు. దేశ ఆర్థిక ప్రగతిలో చాలా గ్యాప్‌లు ఉన్నాయని, అందుకే ప్రధాని మోదీ వికసిత్ భారత్ నినాదాన్ని ఇచ్చినట్లు వెల్లడించారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని ఏళ్లు గడుస్తున్నా.. భారత్‌ను అభివృద్ధి దేశంగా ఎందుకు మార్చలేకపోయారని అడిగారు.



# నేనెక్కడికీ పారిపోలేదు

## అసత్య వార్తాలపై స్పందించిన మోహన్‌బాబు


**హైదరాబాద్, డిసెంబర్ 14 (తెలంగాణవీణ):**

మంచు మోహన్ బాబు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారంటూ వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. జర్నలిస్టుపై దాడి ఘటనకు సంబంధించి హత్యాయత్నం కేసులో స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసేందుకు పోలీసులు ప్రయత్నించగా మోహన్ బాబు కనిపించలేదని సదరు కథనాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో అజ్ఞాతం వార్తలపై మోహన్ బాబు స్పందించారు. తాను ఎక్కడికీ పారిపోలేదని.. ఇంట్లోనే వైద్య సంరక్షణలో ఉన్నట్లు స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నా ముందస్తు బెయిల్ తిరస్కరించినట్లు వార్తలు వస్తున్నాయి. అందులో ఎలాంటి నిజం లేదు. నేను ఎక్కడికీ పారిపోలేదు. ప్రస్తుతం ఇంట్లో వైద్య సంరక్షణలో ఉన్నాను. వాస్తవాలు తెలుసుకోకుండా తప్పుడు వార్తలు రాయొద్దని మీడియాను కోరుతున్నాను' అంటూ ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది.



# అమెరికాలో ఓపెన్‌ఏఐ మాజీ ఉద్యోగి సుచిర్ బాలాజీ ఆత్మహత్య

**న్యూఢిల్లీ, డిసెంబర్ 14 (తెలంగాణవీణ):**



భారత సంతతికి చెందిన ఓపెన్‌ఏఐ మాజీ ఉద్యోగి సుచిర్ బాలాజీ ఆత్మహత్య చేసుకున్నాడు. శాన్‌ఫ్రాన్సిస్‌కోలో 26 ఏళ్ల ఆ వ్యక్తి అను మానాస్పద రీతిలో మరణించాడు. నగంరలోని బుచానన్ స్ట్రీట్ అపార్ట్‌మెంట్‌లో సుచిన్ బాలాజీ మృతదేహాన్ని గుర్తించారు. అతను సూసైడ్ చేసుకున్నట్లు మెడికల్ ఆఫీసర్ తెలిపారు. మరణం వెనుక ఎటువంటి ఆధారాలు లేవని పోలీసులు చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో పేరుగాంచిన ఓపెన్‌ఏఐ సంస్థలో జరుగుతున్న అక్రమాలను సుచిర్ బాలాజీ వెలుగులోకి తెచ్చాడు. ఆ కంపెనీ అనుసరిస్తున్న వ్యాపార విధానంపై ఇప్పటికే పలు దావాలు దాఖలు అయ్యాయి. ఓపెన్‌ఏఐ సంస్థ అమెరికా కాపీరైట్ చట్టాలను ఉల్లంఘించినట్లు మూడు నెలల క్రితం సుచిర్ బాలాజీ ఆరోపించారు. ఆ కంపెనీ అక్రమరీతిలో చాట్‌జీపీటీ డెవలప్ చేసినట్లు అతను పేర్కొన్నాడు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రోగ్రామ్‌కు చెందిన చాట్‌జీపీటీ టెక్నాలజీ ద్వారా ప్రస్తుతం లక్షలాది మంది డబ్బులు ఆర్జిస్తున్నారు. ఓపెన్‌ఏఐ సంస్థ వ్యాపారవేత్తలను, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను వేధిస్తున్నట్లు బాలాజీ ఆరోపించారు. సమాజానికి హాని చేసే సంస్థలో ఉండకూడదన్న ఉద్దేశంతో ఓపెన్‌ఏఐ సంస్థను బాలాజీ వదిలివెళ్లాడు.

# రేపు వన్‌నేషన్... వన్ ఎన్నికల బిల్లు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 14 (తెలంగాణవీణ):**

దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి రూపొందించిన రెండు కీలక బిల్లులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. ఈ ముసాయిదా బిల్లులు ఈనెల 16వ తేదీన లోక్‌సభ ముందుకు రానున్నట్లు తెలిసింది. ఈ మేరకు అధికారిక వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది. డిసెంబర్ 16న 'వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు'ను లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ 129వ రాజ్యాంగ సవరణ బిల్లు కింద జమిలి బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించాయి. ఆ తర్వాత దీనిని చర్చ కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపనున్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడమే జమిలి ఎన్నికల ప్రధాన ఉద్దేశం. వాస్తవానికి మన దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ కొత్తదేమీ కాదు. 1952లో తొలి సాధారణ ఎన్నికలు మొదలుకొని, 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే అనంతర కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం తదితర కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరుపడం మొదలైంది.




# త్వరలో 6వేల పోస్టులతో మరో మెగా డీఎస్సీ

## నిరుద్యోగులకు డిప్యూటీ సీఎం తీపి కబురు

**హైదరాబాద్, డిసెంబర్ 14(తెలంగాణవీణ):**

నిరుద్యోగులకు తెలంగాణ డిప్యూటీ సీఎం, మంత్రి మల్లు భట్టి విక్రమార్క తీపి కబురు చెప్పారు. త్వరలోనే 6వేల పోస్టులతో మరో మెగా డీఎస్సీ వేస్తామని భట్టి విక్రమార్క ప్రకటించారు. ఈరోజు రాష్ట్రవ్యాప్త ఒకరోజు హాస్టల్ తనిఖీ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం, మధిర, బోనకల్‌లోని సంక్షేమ, గురుకుల పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని సంక్షేమ వసతి గృహాల్లో కొత్త మెనూను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. 10 సంవత్సరాలుగా మెస్, 16 సంవత్సరాలుగా కాస్మోటిక్స్ ఛార్జీలలో పెరుగుదల లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచామన్నారు. అలాగే త్వరలో 6వేల పోస్టులతో మరో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామన్నారు.

# డిమాండ్ల సాధన కోసం రైతుల ఉద్యమబాట

## చలో ఢిల్లీ మార్చ్‌కు పిలుపు..

## అడ్డుకున్న పోలీసులు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 14 (తెలంగాణవీణ):**

తమ డిమాండ్ల పరిష్కారానికై రైతులు మరోసారి ఉద్యమబాట పట్టారు. ఇవాళ మధ్యాహ్నం 'చలో ఢిల్లీ' మార్చ్‌ను ప్రారంభించారు. కనీస మద్దతు ధర సహా 11 డిమాండ్ల సాధన కోసం 101 మంది రైతులు ఈ మార్చ్‌లో పాల్గొన్నారు. అయితే, రైతులను శంభు సరిహద్దు వద్ద హర్యాణా పోలీసులు అడ్డుకున్నారు. రైతులపై బాష్పవాయువు, జల ఫిరంగులను ప్రయోగించారు. దీంతో సరిహద్దు వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇక రైతుల ఢిల్లీ చలో మార్చ్‌ను అడ్డుకోవడం ఇది మూడోసారి. డిసెంబర్ 6 నుంచి ఢిల్లీ వైపుకు వెళ్లేందుకు రైతులు ప్రయత్నించగా.. ఇప్పటికే ఆ ప్రయత్నాలను రెండుసార్లు పోలీసులు అడ్డుకున్న విషయం తెలిసిందే. దీంతో పోలీసుల తీరుపై రైతులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక రైతుల ఢిల్లీ మార్చ్ నేపథ్యంలో హర్యాణా ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందు జాగ్రత్త చర్యగా మొబైల్ ఇంటర్నెట్ సేవలను నిలిపివేసింది. శనివారం ఉదయం 6 గంటల నుంచి 17వ తేదీ అర్ధరాత్రి వరకూ సేవలు నిలిపివేస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపింది. తాము పండించిన పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కావాలని రైతులు ప్రధానంగా కోరుతున్నారు. రుణ మాఫీ చేయాలని, రైతులు, రైతు కూలీలకు పెన్షన్ ఇవ్వాలని, విద్యుత్ చార్జీలు పెంచరాదని, రైతులపై పెట్టిన పోలీస్ కేసులు ఎత్తివేయాలని, 2021 లఖింపూర్ ఖీరి బాధితులకు న్యాయం చేయాలని, భూ సేకరణ చట్టం 2013ను పునరుద్ధరించాలని, ఆందోళనలో మరణించిన రైతుల కుటుంబాలకు నష్టపరిహారం అందజేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



# నేటి నుంచి గ్రూపు-2 పరీక్షలు

## పూర్తి ఏర్పాట్లు చేసిన అధికారులు

## తెలంగాణ వ్యాప్తంగా 1,368 పరీక్షా కేంద్రాలు

**హైదరాబాద్, డిసెంబర్ 14 (తెలంగాణవీణ):**

రాష్ట్ర వ్యాప్తంగా రేపు, ఎల్లుండి గ్రూప్-2 పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షల నిర్వహణకు సంబంధించి టీజీపీఎస్సీ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. తెలంగాణ వ్యాప్తంగా 1,368 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలను ఓఎంఆర్ పద్ధతిలో నిర్వహించనున్నారు. 783 పోస్టుల భర్తీకి 2022 డిసెంబర్ 29న నోటిఫికేషన్ విడుదలైంది. పలు కారణాల వల్ల గ్రూప్-2 పరీక్ష వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు ఈ నెల 15, 16 తేదీల్లో పరీక్షలను నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు. పరీక్షకు హాజరయ్యే వారు హాల్ టికెట్‌తో పాటు ఇటీవల దిగిన పాస్ పోర్టు సైజు ఫొటో, ప్రభుత్వంచే జారీ చేయబడ్డ ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలని అధికారులు సూచించారు. ఇక మహిళా అభ్యర్థులకు మంగళసూత్రం, గాజుల వరకే అనుమతించనున్నారు. ఇతర ఆభరణాలు ఉంటే అనుమతించమని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ చెప్పులే ధరించాలన్నారు. బెల్ట్‌లు, రిమోట్ కీస్‌కు అనుమతి లేదని తెలిపారు.

## ఢిల్లీ పాఠశాలలకు బాంబు బెదిరింపులు

### ఆందోళన చెందిన విద్యార్థులు, తల్లిదండ్రులు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 14 (తెలంగాణవీణ):**

దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. శుక్రవారం దాదాపు 30 పాఠశాలలకు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా శనివారం ఉదయం కూడా పలు స్కూళ్లకు ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. ఆర్కేపురం, వసంత్ కుంజ్ ప్రాంతాల్లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సహా పలు పాఠశాలలు బెదిరింపులు వచ్చాయి. శనివారం ఉదయం 6:12 గంటల ప్రాంతంలో బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. దీంతో అప్రమత్తమైన ఆయా పాఠశాలల యాజమాన్యం వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు పాఠశాలల వద్దకు చేరుకొని విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సాయంతో పాఠశాలల ఆవరణల్లో తనిఖీలు చేశారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ లభించలేదు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. కాగా, సూళ్లలో బాంబులు ఉన్నాయంటూ బెదిరింపులు రావడంతో ఈ వారంలో ఇది మూడోసారి కావడం గమనార్హం. వరుస బెదిరింపులతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.



## మాజీ కేంద్ర మంత్రి ఈవీకేఎస్ ఇళంగోవన్ కన్నుమూత

**చెన్నై, డిసెంబర్ 14 (తెలంగాణవీణ):**

తమిళనాడు కాంగ్రెస్ నేత, మాజీ కేంద్ర మంత్రి ఈవీకేఎస్ ఇళంగోవన్ శనివారం కన్నుమూశారు. ఆయన వయసు 73 ఏళ్లు. స్వల్ప అనారోగ్యం కారణంగా ఆయన గత కొన్ని రోజుల నుంచి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. నవంబర్ 13వ తేదీన ఎంఐఓటీ హాస్పిటల్‌లో చేరారు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు. ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్న ఆయన.. నెల రోజుల నుంచి చికిత్స తీసుకుంటున్నారు. 2023 ఫిబ్రవరిలో జరిగిన ఉప ఎన్నికల్లో .. ఈరోడ్ ఈస్ట్ నియోజకవర్గం నుంచి ఆయన అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఆయన కుమారుడు తిరుమగన్ ఇవెర మృతిచెందిన నేపథ్యంలో అక్కడ ఉప ఎన్నిక నిర్వహించారు. ద్రావిడ ఉద్యమ నేత పెరియార్ ఈవీ రామస్వామి సోదరుడి మనవడే ఇళంగోవన్. చిన్న వయసులోనే ఇళంగోవన్ రాజకీయ ఎంట్రీ చేశారు. 1984లో ఆయన తొలిసారి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 2004లో ఆయన లోక్‌సభకు ఎన్నికయ్యారు. మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో ఆయన కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ మంత్రిగా చేశారు. తమిళనాడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కూడా చేశారు.



GS9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# నా ముందస్తు బెయిల్‌ను హైకోర్టు తిరస్కరించలేదు

### మోహన్‌బాబు మరో ట్వీట్- మీడియా, సామాజిక మాధ్యమాల్లోని వార్తల ఖండన

**హైదరాబాద్, డిసెంబర్ 14(తెలంగాణవీణ):**

సీనియర్? నటుడు మోహన్?బాబు మరోసారి ఎక్స్? వేదికగా పోస్ట్? చేశారు. "ప్రస్తుతం నేను మా ఇంట్లో వైద్యుల పర్యవేక్షణలోనే ఉన్నాను. నా ముందస్తు బెయిల్?ను తిరస్కరించలేదు. వాస్తవాలను మాత్రమే బయటపెట్టాలని మీడియాను కోరుతున్నాను." అని మోహన్?బాబు తన ఎక్స్? ఖాతాలో ట్వీట్? చేశారు. హైకోర్టులో ముందస్తు బెయిల్? పిటిషన్?లో పోలీసులు అరెస్టు చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించిందని వార్తలు వచ్చాయి. తాజాగా మోహన్?బాబు తన పోస్ట్?లో ఈ వార్తల్లో నిజం లేదని ఖండించారు. మరోవైపు ఈ కేసులో ఫిర్యాదుదారు ఎం.రంజిత్?కుమార్?కు నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఈ కేసుకు సంబంధించి కౌంటరు దాఖలు చేయాలని పోలీసులను ఆదేశిస్తూ విచారణను ఈనెల 19వ తేదీకి వాయిదా వేసినట్లు సమాచారం. ఈ కేసు మొత్తం నేపథ్యం విలేకరిపై దాడి కేసులో మోహన్?బాబుకు ఊరట లభించలేదని వార్తలు వచ్చాయి. వారం రోజుల క్రితం హైదరాబాద్?లోని జల్?పల్లిలో సినీనటుడు మోహన్?బాబు, మనోజ్? కుమార్? మధ్య వివాదం చెలరేగింది. ఈ క్రమంలో మంగళవారం రాత్రి మోహన్?బాబు నివాసం వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. తెలంగాణ అదనపు డీజీపీని కలిసిన అనంతరం మనోజ్? దంపతులు మోహన్?బాబు నివాసానికి చేరుకోగా.. అక్కడి సెక్యూరిటీ సిబ్బంది గేట్లను తెరవలేదు. దీంతో ఆగ్రహానికి లోనైన మంచు మనోజ్? గేట్లను తోసుకుంటూ లోపలికి ప్రవేశించారు. మంచు మనోజ్?తో పాటు అక్కడే ఉన్న మీడియా ఆయనతో పాటు లోపలికి వెళ్లింది. ఈ ఉద్రిక్తతల నడుమ మోహన్?బాబు తీవ్ర అసహనానికి లోనయ్యారు. ఈక్రమంలో అక్కడే ఉన్న మీడియా ప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేసి.. కొందరిపై ఆయన చేయి చేసుకున్నారు. ఈ ఘటనలో ఓ జర్నలిస్ట్?కు గాయం అయింది. దీంతో మోహన్?బాబుపై హత్యాయత్నం కేసును పోలీసులు నమోదు చేశారు. అనంతరం జరిగిన పరిణామాల్లో మంచు మనోజ్?, మంచు విష్ణు బాడీగార్డుల మధ్య వివాదం జరిగింది. పరస్పరం ఒకరిని ఒకరు తోసుకుంటూ కాస్త ఉద్రిక్తత పరిస్థితులు తలెత్తాయి. గేట్లు తోసుకుంటూ లోపలికి వెళ్లిన మనోజ్? లోపలినుంచి చొక్కా చిరిగి బయటకు వచ్చారు. వీరి కుటుంబ కలహాలపై పోలీసు శాఖ సీరియస్? అయింది. మంచు మనోజ్?, మంచు విష్ణులను పిలిపించి రాచకొండ సీపీ విచారణ చేశారు. మంచు మోహన్?బాబుకు నోటీసులు ఇచ్చినా ఆరోగ్య బాగోపోవడంతో గచ్చిబౌలిలోని ఆసుపత్రిలో చికిత్సకు వెళ్లారు. దీంతో ఆయన విచారణకు హాజరు కాలేదు. అనంతరం పోలీసులు అరెస్టు కాకుండా హైకోర్టులో ముందస్తు

# పరిశీలిస్తే రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల మంది పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ఆలోచన చేస్తోంది.

### ఎన్నికల సమయంలో పార్టీ ఇచ్చిన హామీ నెరవేరుతుందని అధికార పార్టీ భావిస్తోంది.-అల్లు అర్జున్ మా బంధువే.. - ఒక ప్రాణం పోయింది..

### వెనక్కు తీసుకురాగలరా?- బన్నీ అరెస్ట్ పై మరోమారు సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు

**హైదరాబాద్, డిసెంబర్ 14(తెలంగాణవీణ):**

ఫిలిం స్టార్లు, పొలిటికల్ స్టార్ల కోసం ప్రత్యేక చట్టం ఉంటుందా.. కారులో వచ్చి సినిమా చూసి వెళ్తే ఎటువంటి సమస్య ఉండకపోయేది.. కానీ కారులోంచి బయటికి వచ్చి చేతులూపి హీరో అల్లు అర్జున్ హడావుడి చేశారంటూ బన్నీ అరెస్ట్ పై మరోమారు సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, ఓ టీవీ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు కీలక కామెంట్స్ చేశారు. అల్లు అర్జున్ అరెస్టుపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో మహనీయులు అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఉందని, దానికి అనుగుణంగానే చట్టం పనిచేస్తుందన్నారు. గతంలో సల్మాన్ ఖాన్, సంజయ్ దత్ లు ఎందుకు అరెస్ట్ అయ్యారంటూ సీఎం ప్రశ్నించారు. అల్లు అర్జున్ ను అరెస్ట్ చేసామంటున్నారు.. అక్కడ మహిళ చనిపోయింది, ఆమె కొడుకు ఇంకా జీవన్మరణ సమస్యతో బాధపడుతున్నాడు. అటువంటి సంధర్భంలో పోలీసులు కేసు నమోదు చేయడం తప్పు ఎలా అవుతుందంటూ సీఎం అన్నారు. ఘటన జరిగిన పది రోజుల తర్వాత పోలీసులు, అల్లు అర్జున్ ఇంటికి వెళ్లారన్నారు. ఫిలిం స్టార్లు, పొలిటికల్ స్టార్ల కోసం ప్రత్యేక చట్టం ఏముండదన్న విషయం అందరికీ తెలిసిందే అంటూ సీఎం వ్యాఖ్యానించారు. జనం ప్రాణాలు పోతున్నా, కేసులు పెట్టొద్దన్న వాదనను పలువురు తెరపైకి తీసుకురావడం తనకు ఆశ్చర్యకరంగా ఉందంటూ సీఎం స్పందించారు. ఘటన జరిగిన సంధ్యా థియేటర్ వద్దకు వచ్చిన అల్లు అర్జున్ సినిమా చూసి వెళ్లి ఉంటే, ఇంత సమస్య ఉత్పన్నం అయ్యేది కాదన్నారు సీఎం. కానీ కారులోంచి బయటికి వచ్చి చేతులూపి హడావిడి చేయడంతో, తొక్కిసలాట జరిగి మహిళ ప్రాణం పోయిందంటూ.. ఆ ఘటనపై సీఎం రియాక్ట్ అయ్యారు. ఈ కేసులో అల్లు అర్జున్ ను %ూ%11 గా పోలీసులు పేర్కొన్నారని, చిన్నప్పటినుంచి అల్లు అర్జున్ తనకు తెలుసన్న సీఎం, బన్నీకి కూడా తాను తెలుసన్నారు. అంతేకాదు అల్లు అర్జున్ మామ చిరంజీవి కాంగ్రెస్ నేత అంటూనే, అల్లు అర్జున్ కు పిల్లనిచ్చిన మామ చంద్రశేఖర్ రెడ్డి కూడా కాంగ్రెస్ నేతనే అన్నారు. అలాగే చంద్రశేఖర్ రెడ్డి తనకు బంధువని, కానీ చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. హోం శాఖ తన వద్ద ఉన్న నేపథ్యంలో, ఈ కేసుకు సంబంధించినటువంటి రిపోర్ట్ తనకు పూర్తిగా తెలుసంటూ సీఎం అన్నారు. సినిమా కోసం పైసలు పెట్టారు పైసలు సంపాదించుకున్నారు. వాళ్లు ప్రత్యేకంగా దేశం కోసం చేసింది ఏం లేదంటూ సీఎం కీలక కామెంట్స్ చేశారు. ఇదే ఇంటర్వ్యూలో తన ఫేవరెట్ హీరో గురించి కూడా సీఎం ఓపెన్ అయ్యారు. తన ఫేవరెట్ హీరో కృష్ణగా తెలిపి.. ఆయన ఇప్పుడు లేరంటూనే కృష్ణ



నటించిన సినిమాల గురించి మాట్లాడారు. ఫ్యాన్స్ అందరికీ ఉంటారని, కానీ మనం అన్ని విషయాలను పరిగణలోకి తీసుకొని నడుచుకోవాలన్నారు. నేను కూడా పొలిటికల్ స్టార్ నే కదా.. నాకూ ఫ్యాన్స్ ఉంటారని సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్ చేశారు. అయితే ఇంటర్వ్యూలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన పలు కామెంట్స్ వైరల్ గా మారాయి.

# కంట్రోల్‌రూం సేవలను ప్రారంభించిన జీహెచ్‌ఎంసీ

### నగరంలో నిర్లక్ష్యంగా సమగ్ర ఇంటింటి సర్వే

**హైదరాబాద్, డిసెంబర్ 14(తెలంగాణవీణ):**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినటువంటి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే అధికారుల నిర్లక్ష్యం కారణంగా చాలా కాలనీల్లో జరగలేదు. అంతలోనే ప్రభుత్వం నగరంలో కుటుంబ సర్వే ముగిసినట్లుగా ప్రకటించడంతో ఆయా కాలనీవాసులు ఆందోళన చెందారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి వెల్లడంతో గ్రేటర్? నగర వాసుల కోసం కంట్రోల్? రూమును ఏర్పాటు చేయాలని జీహెచ్ఎంసీ(గ్రేటర్? హైదరాబాద్? మున్సిపల్? కార్పొరేషన్?)ను ఆదేశించింది. ఈ మేరకు కుటుంబ సర్వేలో వివరాలు నమోదు చేసుకోవాలనుకునే వారు బల్దియా కంట్రోల్? రూం నంబర్? 040 2111 1111కు సంప్రదించాలని జీహెచ్?ఎంసీ శుక్రవారం ప్రకటించింది. నగరంలో నిర్లక్ష్యంగా సమగ్ర ఇంటింటి సర్వే : జీహెచ్?ఎంసీ పరిధిలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే దారితప్పింది. హైదరాబాద్?లో వేలాది అపార్టుమెంట్లకు ఎన్యూమరేటర్లు వెళ్లకుండానే వెళ్లినట్లుగా సర్వే ఫారాలను వారే నింపేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో తమకు ఆసక్తి లేదని ఆప్షన్?తో సర్వే ఫారాలపై ఎన్యుమరేటర్లే పేర్కొంటూ సర్వే ముగిసిందనిపిస్తున్నారు. దాదాపు అధికారులు 20 శాతం ఇళ్లల్లో సమగ్ర కుటుంబ సర్వే చేయలేదు. నగరంలో డిసెంబర్? 2న సమగ్ర కుటుంబ సర్వే పూర్తయిందని అధికారులు వెల్లడించినప్పటికీ తమ ఇంటికి ఎవరూ రాలేదంటూ ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై పలు ఫిర్యాదులు రావడంతో గ్రేటర్ అధికారులు దీనిపై దృష్టి సారించి టోల్? ఫ్రీ నెంబర్ ఇచ్చారు. కాగా ప్రజల నుంచి సర్వే ద్వారా సేకరించినటువంటి సమాచారం కూడా అసంపూర్తిగా ఉందనే వాదన కూడా వినిపిస్తోంది. ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ఐఏఎస్ అధికారులు, పురపాలకశాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించినప్పటికీ ఫలితం నామమాత్రంగానే ఉందని సమాచారం. సుమారు 70 ప్రశ్నలతో రూపుదిద్దుకున్నటువంటి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పత్రాన్ని చూసి ప్రారంభంలో ప్రజలు తమ వివరాలను ఇచ్చేందుకు వెనకడుగు వేశారు. ఈ క్రమంలో ఆందోళన వ్యక్తం చేయగా వెంటనే దానిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. దీంతో సర్వేకు వెళ్లే ఎన్యుమరేటర్లకు తగిన స్వేచ్ఛ ఇచ్చింది. అయితే ఎక్కువ మంది సిబ్బంది ఆ స్వేచ్ఛను సద్వినియోగం చేసుకోగా మరికొంతమంది దుర్వినియోగం చేశారని ఆరోపణలు వస్తున్నాయి. కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్‌లో దాదాపు 25 శాతం ఇంటింటికి స్టిక్కర్లు అతికించలేదని సమాచారం. ఆల్విన్ సొసైటీలో ఇంటింటి స్టిక్కర్లను అతికించగా సర్వే మాత్రం జరగలేదు. బాలానగర్ సాయినగర్‌లో ఇళ్లకు స్టిక్కర్లని అంటించి మమ అనిపించారు. పాతబస్తీలోని ఛత్రినాక, గౌలిపుర, మూసబౌలి, శ్రీరామ్‌నగర్‌కాలనీ, గాంధీబొమ్మకాలనీ, లంగర్‌హౌజ్‌లోని షేక్‌పేట మారుతినగర్, మారుతినగర్, బంజారాహిల్స్ రోడ్డు నెం.1లోని నవీన్‌నగర్, ఆనంద్‌నగర్‌లోని పలు వీధుల్లో, బేగంపేట మయూరినగర్, బల్కంపేట సాయిబాబా టెంపుల్ వీధి, బ్రాహ్మణవాడి, ఓల్డ్‌కస్టమ్స్ బస్తీ, వనస్థలిపురం, ఎస్‌కేడీనగర్ బీఎన్‌రెడ్డి కాలనీతో పాటు మూసాపేట ఆంజనేయనగర్‌లోని పలు అపార్ట్‌మెంట్లను, నిజాంపేట ఇన్‌కాయిస్‌రోడ్డు, గచ్చిబౌలి జనార్ధన్‌హిల్స్ తదితర ప్రాంతాలను గాలికొదిలేశారని ఆ ప్రాంత వాసులు వాపోతున్నారు.

# జైపూర్ జిల్లాలో స్నేహితుల మధ్య తలెత్తిన చిన్న వివాదం

### యువకుడిపై పెట్రోల్ పోసి నిప్పంటించిన స్నేహితులు..!

**జైపూర్, డిసెంబర్ 14(తెలంగాణవీణ):**

రాజస్థాన్‌లో దారుణం వెలుగుచూసింది. జైపూర్ జిల్లాలో స్నేహితుల మధ్య తలెత్తిన చిన్న వివాదం ఓ యువకుడి ప్రాణాలను బలిగొంది. ఈ సంఘటన గురువారం(డిసెంబర్ 12) సాయంత్రం 7 గంటల సమయంలో బగ్రు పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంసింగ్‌పురా గ్రామంలో జరిగింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.బెగుసరాయ్ రోడ్‌లోని నిర్జన ప్రదేశంలో కూర్చున్న కొంతమంది యువకుల మధ్య ఏదో సమస్యపై గొడవ ప్రారంభమైంది. వివాదం తీవ్ర స్థాయికి చేరుకుంది. దీంతో ఓ యువకుడిపై తోటి స్నేహితులే పెట్రోల్ పోసి సజీవ దహనం చేశారు. మంటల్లో యువకుడు కేకలు వేయడం గమనించిన చుట్టుపక్కల వారు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు, 108 అంబులెన్స్ సంఘటనా స్థలానికి చేరుకుంది. అయితే అప్పటికే యువకుడు తీవ్రంగా కాలిపోయాడు. గాయపడిన యువకుడిని ఎస్ఎంఎస్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసు అధికారి డీసీపీ అమిత్ బుదానియా, ఏసీపీ హేమేంద్ర శర్మ, థానదికారి మోతీలాల్ శర్మ విచారణ ప్రారంభించారు. ఘటనా స్థలంలో ఎఫ్ఎస్ఎల్ బృందం ఆధారాలు సేకరించింది. మృతుడు రాకేష్ గుర్జార్‌గా పోలీసులు గుర్తించారు. అతని తండ్రి మోహార్ సింగ్ గుర్జార్ బగ్రు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
క్రీడలు
15 ఆదివారం డిసెంబర్ 2024





# టెస్ట్ క్రికెట్ అంటేనే వెనకడుగు వేస్తున్న షమీ

భారత స్టార్ పేసర్ మహ్మద్ షమీ ప్రస్తుతం తన భవిష్యత్ ప్రాధాన్యతలను నిశ్చయించుకునే దశలో ఉన్నారు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి తిరిగి చేరే బదులు, ఐపీఎల్ 2025 సీజన్‌కు సిద్ధమవడానికి ఆయన ప్రాధాన్యత ఇవ్వవచ్చని తాజా నివేదికలు సూచిస్తున్నాయి. ఇది షమీ తన శారీరక ఫిట్‌నెస్‌ను, తన కెరీర్ ముగింపు దశకు చేరుకుంటున్న దశలో పునరాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది.ఐపీఎల్ 2025 సీజన్ కు గానూ షమీ %హా=న%తో రూ. 10 కోట్ల భారీ ఒప్పందం చేసుకున్నారు. ఈ కారణంగా, అతను తన శక్తిని పరిమిత ఓవర్ల ఫార్మాట్‌లకు కేంద్రీకరించాలనుకుంటున్నాడని సమాచారం. ముఖ్యంగా, గత ఐపీఎల్ సీజన్‌ను శస్త్రచికిత్స కారణంగా కోల్పోయిన షమీ, ఈసారి పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండటానికి కృషి చేస్తున్నాడు. %దీజజ×% వర్గాల ప్రకారం, షమీ మరింత దేశీయ క్రికెట్ ఆడటంపై దృష్టి పెట్టవచ్చని, అతను త్వరలో విజయ్ హజారే ట్రోఫీలో బెంగాల్ తరఫున కనిపించే అవకాశం ఉందని తెలిపాయి. షమీ బౌలింగ్ శక్తిని దృష్టిలో ఉంచుకుంటే, అతను ప్రస్తుతం మ్యాచ్‌కు 10 ఓవర్లు బౌలింగ్ చేయగల ఫిట్‌నెస్‌ను కలిగి ఉన్నాడని వర్గాలు పేర్కొన్నాయి. అయితే, రెడ్ బాల్ క్రికెట్‌లో తనకు తగిన ప్రేరణ లేకపోవడంతో, అతను ప్రాధాన్యతను వైట్ బాల్ ఫార్మాట్‌లకు మార్చే ఉద్దేశ్యంలో ఉన్నట్లు కనిపిస్తోంది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో, షమీ తన ఫామ్‌ను ప్రదర్శించాడు. తొమ్మిది మ్యాచ్‌లలో 7.85 ఎకానమీ రేటుతో 11 వికెట్లు తీశాడు. అంతేకాదు, చండీగఢ్‌పై ప్రీ-క్వార్టర్ ఫైనల్ విజయంలో తన ఆల్‌రౌండ్ నైపుణ్యాన్ని ప్రదర్శించి, 17 బంతుల్లో అజేయంగా 32 పరుగులు చేశాడు. భారత పేస్ విభాగం ఇప్పుడు జస్ప్రీత్ బుమ్రా నేతృత్వంలో ముందుకు సాగుతోంది. మహ్మద్ సిరాజ్, హర్షిత్ రాణా, ఆకాష్ దీప్ వంటి యువ బౌలర్లు కూడా తమ పాత్రలను పోషించనున్నారు. షమీ లేని సమయం భారత జట్టుకు కొంత ఇబ్బందిని కలిగించవచ్చు, కానీ ఆయన ఫిట్‌నెస్ పై దృష్టి పెట్టడం, ఐపీఎల్ 2025లో ప్రభావం చూపాలని సంకల్పించుకోవడం, ఆయన కెరీర్ పరిమాణంలో సరైన నిర్ణయంగా భావించవచ్చు.





## టాస్ సమయంలో భారత్‌కు ‘చెడు శకునం’

బ్రిస్బేన్ వేదికగా భారత్, ఆస్ట్రేలియా మధ్య మూడో టెస్టు జరుగుతోంది. రెండు జట్లూ ఒక్కో మ్యాచ్ గెలిచి సిరీస్‌లో సమంగా ఉన్నాయి. ఇప్పుడు ఈ మ్యాచ్‌లో విజయాన్ని నమోదు చేసి ముందంజ వేయాలనే ఉద్దేశ్యంతో బరిలోకి దిగారు. అయితే, తొలిరోజు ఆటలో టాస్ సమయంలో భారత్‌కు 'చెడు శకునం' ఎదురైంది. ఇది నిజమని నిరూపితమైతే.. టీమిండియా ఈ మ్యాచ్‌లో ఓడిపోక తప్పదు. వాస్తవానికి, ఆస్ట్రేలియాలో ఇప్పటి వరకు, టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ చేసిన తర్వాత భారత జట్టు ఎప్పుడూ మ్యాచ్‌ను గెలవలేకపోయింది. అయితే, బ్రిస్బేన్‌లో టాస్ గెలిచిన తర్వాత రోహిత్ శర్మ బౌలింగ్ ఎంచుకున్నాడు. ఆస్ట్రేలియాలో టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్న భారత్ రికార్డును చూస్తుంటే.. రోహిత్ శర్మ తప్పుచేసినట్లు కనిపిస్తోంది. అతని కంటే ముందు 21 ఏళ్ల క్రితం 2003లో భారత కెప్టెన్ సౌరవ్ గంగూలీ ఈ తప్పు చేశాడు. ఆ సమయంలో కూడా టీం ఇండియా ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. ఆస్ట్రేలియాలో టాస్ గెలిచిన తర్వాత, భారత్ 8 సార్లు మొదట బౌలింగ్ చేయాలని నిర్ణయించుకుంది. ఈ సమయంలో, భారత్ 4 మ్యాచ్‌లలో ఓటమిని ఎదుర్కోవాల్సి వచ్చింది. 4 మ్యాచ్‌లు డ్రా అయ్యాయి. ఇది కాకుండా టాస్ నుంచి భారత్ షాకిచ్చే మరో విషయం ఆస్ట్రేలియా రికార్డు. నివేదిక ప్రకారం, 1985 నుంచి ప్రత్యర్థి జట్టు కంగారూ జట్టును గబ్బాలో మొదట బ్యాటింగ్ చేయమని కోరింది. ఈ సమయంలో ఎప్పుడూ ఆస్ట్రేలియా ఓడిపోలేదు. ఈ రెండు గణాంకాలు చూస్తుంటే టాస్ సమయంలో భారత జట్టుకు చెడు శకునమే ఎదురైందని చెప్పవచ్చు. 2000 సంవత్సరం తర్వాత గబ్బా మైదానంలో 24 మ్యాచ్‌లు జరిగాయి. ఈ కాలంలో, మొదట బ్యాటింగ్ చేస్తున్నప్పుడు సగటు స్కోరు 349 పరుగులుగా ఉంది. అయితే, గత కొన్నేళ్లుగా బౌలింగ్ జట్లు లాభపడ్డాయి. తాజా పిచ్‌లపై ముందుగా బౌలింగ్ చేసిన జట్టు రెండుసార్లు ప్రత్యర్థి జట్టును 200 పరుగుల కంటే తక్కువకు పరిమితం చేయడంలో విజయం సాధించింది. ఈ పిచ్‌లో, ఫాస్ట్ బౌలర్లు సాధారణంగా ఎక్కువ బౌన్స్, పేస్ పొందుతారు. దీని కారణంగా గత 24 ఏళ్లలో పేసర్లు 31 సగటుతో 561 వికెట్లు తీశారు.

# ఆస్ట్రేలియాపై కోహ్లీ అరుదైన ఫీట్..

భారత-ఆస్ట్రేలియా జట్ల మధ్య మూడో టెస్టు బ్రిస్బేన్ వేదికగా ప్రారంభమైంది. ఈ టెస్టులో మైదానంలోకి దిగిన వెంటనే విరాట్ కోహ్లీ సెంచరీ పూర్తి చేశాడు. విరాట్ కోహ్లీ చేసిన ఈ సెంచరీ పరుగులతో కాదండోయ్.. అతను ఆడిన మ్యాచ్‌లది. బ్రిస్బేన్‌లో విరాట్ కోహ్లీ చేసిన ఈ అపూర్వ సెంచరీ కారణంగా సచిన్ టెండూల్కర్ రికార్డు కూడా ప్రమాదంలో పడినట్లే. నిజానికి ఒకే ప్రత్యర్థిపై అత్యధిక మ్యాచ్‌లు ఆడిన రికార్డు మాస్టర్ బ్లాస్టర్ టెండూల్కర్ పేరిట ఉంది.ఆస్ట్రేలియాపై మాత్రమే అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా సచిన్ టెండూల్కర్ రికార్డు సృష్టించాడు. అతను ఈ జట్టుపై 110 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. అదే సంఖ్యలో మ్యాచ్‌లు ఆడుతున్న ఈ రికార్డు శ్రీలంకకు చెందిన మహేల జయవర్ధనే పేరిట ఉంది. అయితే, జయవర్ధనే భారత్‌పై 110 మ్యాచ్‌లు ఆడాడు. ఒక ప్రత్యర్థిపై అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్ల జాబితాలో సచిన్ పేరు కూడా రెండో స్థానంలో ఉంది. శ్రీలంకతో 109 మ్యాచ్‌లు ఆడి ఈ ఘనత సాధించాడు. ఆ తర్వాత, పాకిస్థాన్‌తో 105 మ్యాచ్‌లు, భారత్‌తో 103 మ్యాచ్‌లు ఆడిన సనత్ జయసూర్య పేరు జాబితాలో రెండుసార్లు కనిపిస్తుంది. 103 మ్యాచ్‌లు ఆడిన రికార్డు మరోసారి జయవర్ధనే పేరిట ఉంది. పాకిస్థాన్‌పై ఈ ఘనత సాధించాడు. అయితే, వీటన్నింటి కంటే ఇప్పుడు విరాట్ కోహ్లీ ముందుకు వెళ్లే అవకాశం ఉంది. దీంతో ప్రపంచంలో ఒకే ప్రత్యర్థితో అత్యధిక క్రికెట్ మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా అవతరించనున్నాడు. ఆస్ట్రేలియాతో 100వ మ్యాచ్ ఆడుతున్న విరాట్ కోహ్లీ ఈ జట్టుతో తదుపరి 11 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన వెంటనే ఈ రేసులో ముందుకు వెళ్లనున్నాడు.



# ఆకాశ్ దీప్‌ను చూసి నేర్చుకోండి

### బుమ్రా, సిరాజ్ లను చతేశ్వర్ పుజారా హితవు

ఐదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో టెస్ట్‌లో భారత పేసర్లు జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్‌లు మెరుగ్గా బౌలింగ్ చేయలేదని వెటరన్ బ్యాటర్ చతేశ్వర్ పుజారా అన్నాడు. తొలి 6 ఓవర్లలో ఆసీస్ బ్యాటర్లను ఈ ఇద్దరూ పేసర్లు ఇబ్బంది పెట్టలేకపోయారని విమర్శించాడు. ఈ ఇద్దరి కంటే యువ పేసర్ ఆకాశ్ దీప్ మెరుగ్గా బౌలింగ్ చేశాడని కొనియాడాడు. బ్రిస్బేన్‌లోని గబ్బా స్టేడియం వేదికగా శనివారం ప్రారంభమైన ఈ మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించడంతో తొలి రోజు 13.2 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైంది. వర్షంతో మ్యాచ్ ఆగిపోయే సమయానికి ఆస్ట్రేలియా వికెట్ నష్టపోకుండా 28 పరుగులు చేసింది. ఓపెనర్లు ఉస్మాన్ ఖవాజా(19 బ్యాటింగ్), నాథన్ మెక్‌స్వీనీ(4 బ్యాటింగ్) ఆచితూచి ఆడారు. ఈ 13.2 ఓవర్లను సిరాజ్, బుమ్రా, ఆకాశ్‌దీప్‌లే వేసారు. ఓవర్‌కాస్ట్ కండిషన్స్‌తో పాటు పిచ్‌పై గ్రాస్ ఉండటంతో వికెట్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉంటుందని టీమిండియా బౌలర్లు భావించారు. కానీ బుమ్రా, సిరాజ్ బంతులకు ఏమాత్రం స్వింగ్ కాలేదు. బంతి స్వింగ్ అవ్వడం లేదని బుమ్రా చెప్పిన మాటలు స్టంప్ మైక్‌లో రికార్డ్ అయ్యాయి. అయితే బుమ్రా సిరాజ్‌లు సరైన లైన్ అండ్ లెంగ్త్‌లో బౌలింగ్ చేయలేదని ఈ మ్యాచ్‌కు కామెంటేటర్‌గా వ్యవహరిస్తున్న పుజారా అన్నాడు. బుమ్రా, సిరాజ్‌లు.. ఆకాశ్ దీప్‌ను చూసి నేర్చుకోవాలని సూచించాడు. ఆకాశ్ దీప్ సరైన లెంగ్త్‌లో బౌలింగ్ చేసి ఆసీస్ బ్యాటర్లను ఇబ్బంది పెట్టాడని చెప్పాడు. బుమ్రా, సిరాజ్‌లు మాత్రం ఎక్స్‌ట్రా ఫుల్ లెంగ్త్, షార్ట్ లెంగ్త్, లెగ్ స్టంప్ లైన్‌లో బౌలింగ్ చేశారని తెలిపాడు. ఆసీస్ పిచ్‌పై 6 మీటర్ల పొడవున బౌలింగ్ చేయడం సరికాదన్నాడు. పెర్త్ టెస్ట్‌లో బుమ్రా, సిరాజ్ సరైన లెంగ్త్‌లో బౌలింగ్ చేసి వికెట్లు పడగొట్టారని గుర్తు చేశాడు. తొలి 6 ఓవర్లలో విఫలమైనా.. తర్వాత ఆయన అందుకున్నారని పుజారా చెప్పుకొచ్చాడు. ఉస్మాన్ ఖవాజా, మెక్‌స్వీనీ భారత బౌలర్ల వైఫల్యాన్ని అందిపుచ్చుకొని క్రీజులో నిలబడ్డారని తెలిపాడు. రెండో రోజు అయిన భారత పేసర్లు సరైన లెంగ్త్‌లో బౌలింగ్ చేయాలని సూచించాడు.

# మూడో టెస్ట్‌కు వర్షం అంతరాయం

## తొలి రోజు ఆట రద్దు..

ఐదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న మూడో టెస్ట్‌కు వర్షం అంతరాయం కలిగించింది. బ్రిస్బేన్‌లోని గబ్బా స్టేడియం వేదికగా శనివారం ప్రారంభమైన ఈ మ్యాచ్ తొలి రోజు ఆటను అంపైర్లు రద్దు చేశారు. ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.వర్షంతో మ్యాచ్ ఆగిపోయే సమయానికి ఆస్ట్రేలియా 13.2 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 28 పరుగులు చేసింది. ఓపెనర్లు ఉస్మాన్ ఖవాజా(19 బ్యాటింగ్), నాథన్ మెక్‌స్వీనీ(4 బ్యాటింగ్) ఆచితూచి ఆడారు. జస్‌ప్రీత్ బుమ్రా, సిరాజ్, ఆకాశ్ దీప్ బంతులను చాకచక్యంగా ఎదుర్కొన్నారు. రెండో రోజు ఆట భారత కాలమాన ప్రకారం ఆదివారం ఉదయం 5.20 గంటలకు ప్రారంభం కానుంది. ఆట సజావుగా సాగితే 98 ఓవర్లు ఆడించనున్నారు. అయితే రెండో రోజు కూడా వర్షం ముప్పు పొంచి ఉంది. దాంతో అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన టీమిండియా బౌలింగ్ ఎంచుకుంది. 5.3 ఓవర్ల పాటు ఆట జరగ్గానే వర్షం రావడంతో అంపైర్లు, ఆటగాళ్లు స్టేడియం నుంచి బయటకు పరుగెత్తారు. వర్షం తగ్గడంతో తిరిగి ఆట ప్రారంభమైంది. కానీ మరో 7.5 ఓవర్ల పాటు ఆట జరగ్గా వర్షం మరోసారి అంతరాయం కలిగించడంతో అంపైర్లు ముందుగానే లంచ్ బ్రేక్ ప్రకటించారు. ఆ తర్వాత వర్షం ఎంతకీ తగ్గకపోవడంతో తొలి రోజు ఆటను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇక ఓవర్‌కాస్ట్ కండీషన్స్ నేపథ్యంలోనే బౌలింగ్ ఎంచుకున్నామని టాస్ సందర్భంగా టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. కొంచెం ఓవర్‌కాస్ట్ కండీషన్స్ ఉండటంతో పాటు పిచ్‌పై గ్రాస్ కూడా ఉంది. ఈ కండీషన్స్‌ను ఉపయోగించుకోవాలనుకుంటున్నాం. ఇప్పటికే మేం చాలా క్రికెట్ ఆడాం. గత రెండు మ్యాచ్‌ల్లో ఇరు జట్లు మెరుగైన ప్రదర్శన చేశాయి. ఈ మ్యాచ్ మాకు చాలా కీలకం. మాపై ఉన్న అంచనాలను అందుకోవాలనుకుంటున్నాం. మంచి క్రికెట్ ఆడుతాం. విజయావకాశాలను అందిపుచ్చుకోవాలి. గత మ్యాచ్‌లో వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేకపోయాం. అందుకే ఓటమిపాలయ్యాం.

## టెస్ట్ క్రికెట్ నుంచి తప్పుకో..

### బుమ్రాకు షోయబ్ అక్తర్ సలహా

టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు పాకిస్థాన్ మాజీ పేసర్, రావల్పిండి ఎక్స్‌ప్రెస్ షోయబ్ అక్తర్ విచిత్రకరమైన సలహా ఇచ్చాడు. టెస్ట్ క్రికెట్ నుంచి తప్పుకోవాలని భారత స్టార్ పేసర్‌కు సూచించాడు. బుమ్రా టెస్ట్ క్రికెట్ నుంచి తప్పుకోని వైట్‌బాల్ క్రికెట్‌పై ఫోకస్ పెట్టాలన్నాడు. టెస్ట్ క్రికెట్‌లో కొనసాగితే బుమ్రా కెరీర్ దెబ్బతింటుందని హెచ్చరించాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో కొనసాగే సామర్థ్యం బుమ్రాకు లేదన్నాడు. టెస్ట్ క్రికెట్‌లో బుమ్రా కొనసాగాలనుకుంటే బౌలింగ్ వేగం పెంచాలని, ఎక్స్‌ట్రా పేస్ కోసం ప్రయత్నిస్తే గాయపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అభిప్రాయపడ్డాడు. ఓ పోడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో అక్తర్.. బుమ్రా బౌలింగ్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 'వన్డే, టీ20ల్లో బుమ్రా అద్భుతమైన ఫాస్ట్ బౌలర్. ఎందుకంటే అతను లెంగ్త్‌ను బాగా అర్థం చేసుకుంటాడు. బంతిని రెండు వైపులా స్వింగ్ చేస్తూ పవర్ ప్లేలో.. డెత్ ఓవర్లలో అద్భుత ప్రదర్శన కనబర్చాడు. కానీ టెస్ట్ క్రికెట్‌లో మాత్రం సుదీర్ఘమైన స్పెల్స్ వేయాల్సి ఉంటుంది. అంతేకాకుండా బ్యాటర్లు డిఫెన్స్‌కు ప్రయత్నిస్తారు కాబట్టి ఎక్స్‌ట్రా పేస్‌తో బౌలింగ్ చేయాల్సి ఉంటుంది. లెంగ్త్‌తో పెద్దగా అవసరం ఉండదు. బౌలింగ్‌లో పేస్ లేకుంటే బంతి సీమ్, రివర్స్ స్వింగ్ కాదు. బౌలింగ్‌లో తడబడుతుంటే జనాలు ప్రశ్నించడం మొదలుపెడతారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని బుమ్రా టెస్ట్ క్రికెట్ నుంచి తప్పుకోవడమే ఉత్తమం. ఇప్పటికే టెస్ట్ క్రికెట్‌లో అతను చాలా వికెట్లు తీశాడు. న్యూజిలాండ్‌తో సిరీస్‌లో బుమ్రా దారుణంగా విఫలమయ్యాడు. ఒకవేళ బుమ్రా టెస్ట్ క్రికెట్‌లో కొనసాగాలనుకుంటే బౌలింగ్‌లో వేగాన్ని పెంచాలి. పేస్‌ను పెంచితే గాయపడే ప్రమాదం పొంచి ఉంది. నేనే బుమ్రా ప్లేస్‌లో ఉంటే మాత్రం టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికి పరిమిత ఓవర్లపై ఫోకస్ పెట్టేవాడిని. నేను నా మనసు మాట వినేవాడిని. నేను బాగున్నానని భావిస్తేనే ఆడేవాడిని. బుమ్రా టెస్ట్ క్రికెట్ మాత్రమే ఆడితే సమస్య లేదు. కానీ అతను ఐపీఎల్‌తో పాటు వన్డేలు, టీ20లు, టెస్ట్ క్రికెట్ కూడా ఆడాలనుకుంటున్నాడు. వరల్డ్ బెస్ట్ పేసర్ అయిన బుమ్రాను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉంది. గాయాల బారిన పడకుండా చూసుకోవాలి.'అని షోయబ్ అక్తర్ చెప్పుకొచ్చాడు. టెస్ట్ క్రికెట్‌లో బుమ్రా ఇప్పటికే 42 మ్యాచ్‌లు ఆడి 20.01 సగటుతో 185 వికెట్లు పడగొట్టాడు. మూడు ఫార్మాట్లలో కలిపి 400 ప్లస్ వికెట్లు పడగొట్టాడు. బుమ్రా నిలకడగా గంటలకు 140 ప్లస్ కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేస్తాడు.



తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చుదాం..
సినిమా
15 ఆదివారం డిసెంబర్ 2024



## ఇది ముమ్మాటికీ రాజకీయమే : పూనమ్ కపూర్

చిక్కడ పల్లి పోలీసులు అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేయడం.. నాంపల్లి కోర్టు రిమాండ్ విధించడం.. హైకోర్టు మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేయడం.. రాత్రంతా బన్నీ జైల్లోనే ఉండటం అందరికీ తెలిసిందే. శనివారం ఉదయమే బన్నీని జైలు నుంచి విడుదల చేశారు. ఇక సెలెబ్రిటీలు అయితే బన్నీకి అండగా నిలిచారు. టాలీవుడ్ మొత్తం కదిలివచ్చింది. అల్లు అర్జున్ కోసం బాలీవుడ్ స్టార్లు కూడా మాట్లాడి మద్దతు తెలిపారు. ఇక సోషల్ మీడియాలో బన్నీ అరెస్ట్ మీద భిన్న వాదనలు అయితే వినిపించాయి. స్టార్ అయితే ఏంటి? నేషనల్ అవార్డు విన్నర్ అయితే ఏంటి? చట్టం ముందు అందరూ సమానులే.. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది అని కొందరు అన్నారు. ఇక రేవంత్ రెడ్డి కక్ష్య సాధింపు చర్యలు అంటూ ప్రతి పక్షాలు మండిపడ్డాయి. ఈ హడావిడిలో పూనమ్ కౌర్ కూడా కొన్ని సెటైర్లు వేసింది. అల్లు అర్జున్ ఫోటోలను షేర్ చేస్తూ.. నా ఫేవరేట్ హీరో అని చెప్పింది. ఇక తాజాగా మరో ట్వీట్ వేసింది. ఇందులో అధికారాన్ని దుర్వినియోగం చేయడమే రాజకీయం.. ఆ అధికారాన్ని ప్రజల అభివృద్ధికి వాడటమే నాయకత్వం అంటూ కౌంటర్ వేసింది. అంటే రేవంత్ రెడ్డి తన పవర్‌ను మిస్ యూజ్ చేస్తున్నాడని, రాజకీయాలు చేస్తున్నాడని పూనమ్ కౌర్ చెప్పకనే చెబుతూ కౌంటర్లు వేసింది. అల్లు అర్జున్ మాత్రం బయటకు వచ్చి మీడియాతో మాట్లాడుతూ.. చట్టపరిధిలో ఈ కేసు ఉందని, భారత న్యాయ వ్యవస్థ మీద తనకు పూర్తి నమ్మకం ఉందని, ఈ కేసు గురించి తాను బయట మాట్లాడను అని చెప్పేసి వెళ్లిపోయాడు. మరి నెక్స్ బన్నీ ఎలాంటి స్టెప్ తీసుకుంటాడో చూడాలి. నాలుగు వారాల అనంతరం ఈ కేసులో ఏ ట్విస్టులు చోటు చేసుకుంటాయో చూడాలి.

# ఖైదీ నెంబర్ 7697

## జైలులో బన్నీ ఏం చేశాడంటే..?

సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట కేసులో నటుడు అల్లు అర్జున్ అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. శుక్రవారం అరెస్ట్ అవ్వడంతో చంచల్‌గుడా జైలుకు తరలించగా.. హైకోర్ట్ మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేసింది. అయితే విడుదలకు సంబంధించి ఫార్మాలిటీస్ పూర్తికాకపోవడంతో నైట్ అంతా జైలులోనే గడిపాడు అల్లు అర్జున్. అయితే జైలులో ఉన్న అల్లు అర్జున్‌కి అధికారులు ఎలాంటి వసతి కల్పించారు. బన్నీ ఎలా ఉన్నాడు అనే దానిపై ఆసక్తికర అంశాలు వెలుగుచూశాయి. అల్లు అర్జున్‌ని చంచల్‌గుడాలోని వీఐపీ బ్లాక్ ఉంచినట్లు తెలుస్తుంది. ఇక జైలులో ఉన్న అల్లు అర్జున్‌కు అండర్ ట్రయల్ ఖైదీగా యూటీ 7697 నంబర్‌ను అధికారులు కేటాయించారు. రాత్రంతా మంజీరా బ్యారక్‌లోని బ్లాక్ -1లో అల్లు అర్జున్‌ని ఉంచగా.. తెల్లవారేవరకు అల్లు అర్జున్ నిద్రపోకుండానే గడిపినట్లు తెలుస్తుంది. అల్లు అర్జున్ పడుకునే ముందు జైలు సిబ్బంది రగ్గు దుప్పటి ఇచ్చినట్లు సమాచారం. అయితే వీటిని తిరస్కరించి అల్లు అర్జున్ నేలపైనే పడుకున్నట్లు.. ఇక జైలులో ఉన్నంత సేపు అధికారులతో తప్ప ఎవరితో బన్నీ మాట్లాడలేదని తెలుస్తుంది. రాత్రి జైలులో అధికారులు భోజనం అందించగా.. కొంచెం తిని పక్కన పెట్టినట్లు తెలుస్తుంది. ఉదయం 5.45 గంటలకు బన్నీని జైలు నుంచి బయటకు తీసుకువచ్చి.. విడుదలకు సంబంధించి ఫార్మాలిటీస్ పూర్తిచేసినట్లు.. ఉదయం 6.39 గంటలకు విడుదల చేసినట్లు సమచారం.



## మీ ఘటనలో మీడియా తప్పు లేదు : మంచు మనోజ్

మంచు ఫ్యామిలీలో జరుగుతున్న గొడవల నేపథ్యంలో సినీ నటుడు మంచు మోహన్ బాబు జర్నలిస్ట్‌పై దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడి ఘటనలో జర్నలిస్ట్‌కు తీవ్రగాయాలు కాగా.. మోహన్ బాబు క్షమాపణలు చెప్పాలి అంటూ జర్నలిస్ట్ సంఘాలు అన్నీ ధర్నా చేయడం మొదలు పెట్టాయి. ఇప్పటికే ఈ ఘటనకు సంబంధించి మోహన్ బాబు క్షమాపణలు తెలుపగా.. తాజాగా ఈ విషయంపై నటుడు మంచు మనోజ్ స్పందించాడు. ఈ ఘటనలో మీడియా తప్పు లేదు. నిస్సహాయ స్థితిలో నేను మీడియాను లోపలికి తీసుకువెళ్లాను. మా ఇంట్లోకి నన్ను అనుమతించకపోవడంతోనే మీడియా ప్రతినిధులను వెంటబెట్టుకుని తీసుకువెళ్లా. లోపలికి వెళ్లిన అనంతరం తనపై దాడి జరిగింది. ఈ ఘటనలో అసలు మీడియా తప్పు లేదు అంటూ మనోజ్ చెప్పుకోచ్చాడు.



## ఆ కుటుంబానికి ఆమె లోటు ఎవరూ పూడ్చలేనిది

### బాధిత కుటుంబానికి అండగా ఉంటా

#### జైలు నుంచి విడుదల అనంతరం మీడియాతో అల్లుఅర్జున్

సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట కేసులో నటుడు అల్లు అర్జున్ అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. శుక్రవారం అరెస్ట్ అవ్వడంతో చంచల్‌గుడా జైలుకు తరలించగా.. హైకోర్ట్ మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేసింది. దీంతో శనివారం ఉదయం జైలు నుంచి విడుదలై ఇంటికి వచ్చారు. అయితే ఉదయమే మీడియాతో మాట్లాడిన అల్లు అర్జున్ తాజాగా మరోసారి మీడియా ముందుకు వచ్చాడు. ఈ సందర్భంగా తనకు అండగా నిలిచిన అభిమానులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన దురదృష్టకరం. బాధిత కుటుంబానికి జరిగిన నష్టం పూడ్చలేనిది. ఆ కుటుంబానికి మరోసారి నా క్షమాపణలతో పాటు సానుభూతి తెలుపుతున్నా. బాధిత కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటాను. నేను సినిమా చూసేందుకు వెళ్లినప్పుడు అనుకోకుండా ఈ ఘటన జరిగింది. ఉద్దేశపూర్వకంగా జరిగింది కాదు. గత 20 ఏళ్లుగా థియేటర్‌కు వెళ్లి సినిమా చూస్తున్నా.. కానీ ఎప్పుడూ ఇలా జరగలేదు. నాకు అండగా నిలిచిన అభిమానులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు అంటూ అల్లు అర్జున్ చెప్పుకోచ్చాడు.



# నువ్వు నాలో స్ఫూర్తిని నింపావు

## రానాకు సమంత బర్త్‌డే విషేస్

రానా దగ్గుబాటి పుట్టినరోజు సందర్భంగా అభిమానులు ఆయనకు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇదే సమయంలో సినీ సెలబ్రిటీలు సైతం రానాకు విషెస్ తెలుపుతున్నారు. ఈ క్రమంలో స్టార్ నటి సమంత సైతం రానాకు ప్రత్యేకంగా బర్త్‌డే విషెస్ తెలియజేశారు. 'హ్యాపీ బర్త్ డే రానా. నువ్వు చేసే ప్రతి పనిలోనూ వంద శాతం ఫోకస్ పెడుతుంటావు. ఈ విషయంలో నీ నుంచి నేను ఎంతో స్ఫూర్తి పొందాను. నేను ఎప్పటికీ నీ అభిమానినే. దేవుడు ఆశీర్వాదులు నీకు ఎప్పుడూ ఉండాలి' అంటూ ఇన్‌స్టా వేదికగా పోస్టు పెట్టారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. కాగా, రానా ప్రస్తుతం సరికొత్త టాక్ షోతో ప్రేక్షకులను అలరిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే 'నం1 యారి' అంటూ ఓటీటీలో సందడి చేసిన రానా.. ఇప్పుడు 'ది రానా దగ్గుబాటి షో' అనే పేరుతో అభిమానులను అలరిస్తున్నాడు. ఈ షో ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్‌లో నవంబర్ 23 నుంచి స్ట్రీమింగ్ అవుతోంది.

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written